## జలసంరక్షణకు అధిక ప్రాధాన్యత

- నీరు వృథాకాకుండా ప్రత్యేక చర్యలు - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



16వ పేజీలో...

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వివిధ శాఖలద్వారా భూగర్భ జలాల సంరక్షణకై విస్తృతంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జలశక్తి అభియాన్‌క్రింద నేషనల్ వాటర్ అవార్డ్స్-2024 కొరకు కేంద్రం నుండి అధ్యయన కమిటీ సభ్యులు కేంద్ర భూగర్భ జలశాఖ సైంటిస్ట్ డాక్టర్ ఎమ్.సుధీర్‌కుమార్, భూగర్భ జలకమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్ బుధవారం జిల్లాకి విచ్చేసారు.




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 26, జూన్ 2025 | 16 పేజీలు




# భూభారతిపైనే రైతుల ఆశలు

భారీగా భూ సమస్యలు.. 8 లక్షలకు పైగా దరఖాస్తులు

2 లో..

హన్మకొండ బ్యూరో (ప్రభాత వార్త) : తెలంగాణ రాష్ట్రంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ఇటీవల ముగిసిన విషయం తెలిసిందే. భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. 3 దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15వ తేదీని డెడ్ లైన్‌గా నిర్ణయించారు. రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులురెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు భారీగా వెల్లువెత్తాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక తెలంగాణ సర్కార్.. చేపట్టిన మూడు విడతల సదస్సుల్లో 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి.

## డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కు పాదం



2 లో..

**తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు**

- తాగి నడిపితే జరిమానా, జైలు శిక్ష అవగాహన కల్పిస్తున్న పోలీస్ శాఖ
- ఉమ్మడి జిల్లాలో పోలీస్ స్టేషన్లకు అత్యాధునిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ
- మద్యం మత్తులో యువత వాహనాలు నడపవద్దని సూచన

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త

రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. రాత్రి వేళల్లో జాతీయ రహదారిపై పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మండలాల్లో వాహనాల తనిఖీలు నిత్యం చేస్తున్నారు. ఒకవైపు పోలీస్ విధులను నిర్వహిస్తూనే మరోవైపు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ డ్రగ్స్ నిర్మూలనకు అన్ని రకాల చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. ఎక్కడ శాంతిభద్రతల సమస్య ఉంటుందో అక్కడ పోలీస్ శాఖ తమవంతు బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రశాంత వాతావరణం ఏర్పడేందుకు కృషి చేస్తుంది.

## గ్రామ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



16వ పేజీలో...




# డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కు పాదం

(మొదటి పేజీ తరువాయి..)

సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా తమ వంతు పాత్ర నిర్వహిస్తుంది. లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపే వారిని పట్టుకుని ఫైన్ విధిస్తున్న సంగతి తెలిసిందే. మైనర్లు వాహనాలు నడపకుండా కూడా అత్యంత జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రత్యేక తనిఖీల డ్రైవ్స్ నిర్వహిస్తున్నారు. ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అద్భుతమని చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముమ్మరం చేశారు. తాగి వాహనాలను నడిపే వారిని పట్టుకుని జరిమానా విధించడంతోపాటు జైలు శిక్ష అనుభవించేలా చర్యలు తీసుకుంటున్నారు. తాగి వాహనాలు నడిపితే జరిగే నష్టాలు అంతా ఇంతా కాదు. తాగి వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నందున పోలీస్ శాఖ మరింత అప్రమత్తమై డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు గ్రామస్థాయిలో సైతం నిర్వహిస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై ఉక్కు పాదం మోపుతున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ తో జరిగే నష్టాలను వివరిస్తూ అందరిని చైతన్య పరుస్తున్నారు. మద్యం మత్తులో నిరక్ష్యంగా వాహనాలను నడుపుతున్న వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. మండలాల పరిధిలోని గ్రామాలలో తనిఖీలు నిర్వహిస్తూ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు చేస్తున్నారు. పట్టుబడిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లకు ఇటీవల కాలంలో అత్యధిక బ్రీత్ ఎనలైజర్లు పంపిణీ చేశారు. ఈ ఎనలైజర్లు తో తనిఖీలు మరింత ముమ్మరమయ్యాయి. విస్తృత తనిఖీల నేపథ్యంలో కేసుల నమోదు సంఖ్య తగ్గుతుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తూ మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రమాదాల బారిన పడకుండా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా యువత ఎక్కువ శాతం మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారు. దీంతో పోలీస్ శాఖ అధికారులు యువతకు పలు సూచనలు సలహాలు ఇస్తూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అంటున్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. అయినప్పటికీ యువత మారకపోవడంతో మరింత కట్టుదిట్టమైన చర్యలను పోలీస్ శాఖ తీసుకుంటుంది. బ్రీత్ ఎనలైజర్లతో టెస్టులు నిర్వహించి పాయింట్ల ఆధారంగా జరిమానాలు విధిస్తున్నారు. 200 పాయింట్లు దాటితే జైలు శిక్ష తప్పదు. 50 నుంచి 100 పాయింట్లు వరకు వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. వంద నుంచి 200 పాయింట్లు వస్తే 2000 రూపాయలు జరిమానా విధిస్తారు. 200 దాటితే జైలు శిక్ష సైతం పడుతుంది. అందుకే మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీస్ శాఖ సూచిస్తుంది. నిఘా మరింత పెంచారు. డ్రంకెన్ డ్రైవ్ పై ఫోకస్ పెట్టారు. తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఇతరులు కూడా ప్రమాదాల బారిన పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెమినార్లు, సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులను చైతన్య పరుస్తున్నారు. తాగి వాహనాలు నడిపితే జరిగే నష్టాలు ప్రజలకు వివరించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా డ్రగ్స్ కు బానిసలు అయితే వచ్చే అనర్థాలను తెలియజేస్తున్నారు. దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నందున మద్యానికి, డ్రగ్స్ కు బానిసలు కావద్దని పేర్కొంటున్నారు. మండల పోలీస్ స్టేషన్లో పరిధితోపాటు పట్టణ కేంద్రాల్లో పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. తనిఖీలు ముమ్మరం చేస్తుండడంతో కేసుల నమోదు తగ్గుముఖం పట్టాయి.

# రైతన్న అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు,,!!.

కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ.,..

దేశానికి వెన్నుముక రైతన్న అండగా నిలబడింది కాంగ్రెస్ ప్రభుత్వం....

ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ ...

నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వరి వేస్తే ఉరి అన్నది మీరు కాదా ? ..

ప్రజలు మీకు బుద్ధి చెప్పిన కూడ అదే తీరునా? ..

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్చుకోలేక..

తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర

**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 25** అభివృద్ధి పనులను ఓర్వలేకనే బి ఆర్ ఎస్ దిగజారుడు మాటలకు దిగారని మండల కాంగ్రేసు మండిపడింది. అనగా ఈరోజున తాడ్వాయి మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ గారు మాట్లాడుతూ తాడ్వాయి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి 7184 మంది రైతులకు 10,8825792 రూపాయలు , భూమి 1813763 ఎకరాలకు గాను తొమ్మిది రోజులలో రైతులకు ఇంత సాయం చేయడం దేశ చరిత్రలోనే తొలిసారి అని అన్నారు. మండల రైతులు సంతోషం వ్యక్తం చేశారు...ఇది మీకు కంటికి కనపడట్లేదా రామసహాయం శ్రీనివాస్ రెడ్డి గారు , మీరు పూటకో పార్టీ మారుకుంటూ చిల్లర రాజకీయాలు చేస్తూ రోజులు గడుపుతున్నారు కొంచమైనా సిగ్గుండాలి అని , కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసినం, అకాల వర్షాల వల్ల నష్టం వస్తే పంటకు నష్టపరిహారం అందించాం , నేడు అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికే దక్కుతుందని, అలాగే రైతు భరోసా ద్వారా ఏడాదికి పన్నెండు వేల రూపాయలు పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని, అలాగే ధరణి పేరుతో గత ప్రభుత్వం భూస్వామ్య వ్యవస్థను పెంచిపోషించి రైతన్నను ఇబ్బందులకు గురి చేసింది అని



అన్నారు. ప్రజా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దు చేసి భూ భారతి చట్టం తెచ్చి సాగు రైతులకు హక్కులు కల్పించింది అని అన్నారు. అలాగే అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడింది అని, ఎకరానికి పది వేల చొప్పున పంట నష్టపరిహారం ఇస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, గత తొమ్మిది రోజుల నుండి తొమ్మిది వేల కోట్ల రూపాయలు కోటి నలభై తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి అని, ఖరీఫ్ సీజన్ పెట్టుబడి కోసం రైతుల పెద్దన్నలా రేవంత్ రెడ్డి గారు నిలబడినందుకు, రైతుల అభివృద్ధికి అనుక్షణం ఆలోచిస్తూ రైతులకు అండగా నిలబడుతున్న పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జురీ శ్రీనివాస్ , ముక్తీ రామస్వామి , తుమ్మల మల్లేష్ , భూషబోయిన రవి కుమార్ , వాసం శ్రావణ్ , జైపాల్ రెడ్డి, నరేష్ , జైపాల్ రెడ్డి , పోల్దాస్ రమేష్, నాయకులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎర్రం స్వామి

**మంగపేట జూన్25, ప్రభాతవార్త :** తాడ్వాయి ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం విలేకరిపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని సీనియర్ జర్నలిస్టు ఎర్రం స్వామి యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల వర్కింగ్ జర్నలిస్టులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి సూపరిండెంట్ పార్థసారథికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో కాంగ్రెస్ నాయకులు అవకతవకలకు పాల్పడితే తాడ్వాయి ఏబీఎన్ విలేకరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి వార్తలు ఇస్తే అధికారంలో ఉన్న పార్టీ తప్పులను సరిచేసుకోవలసిందిపోయి పాత్రికేయుడిపై భౌతిక దాడులకు దిగడం దారుణమన్నారు. ఈ దాడిని జర్నలిస్టులంతా ముక్త ఖంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నామని దాడికి పాల్పడిన నార్లాపూర్ కు చెందిన ఐదుగురు కాంగ్రెస్ నాయకులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు దర్మపురి శ్రీనివాస్, మేడ ఆదినారాయణ, వడ్లకొండ వీరయ్య, వడ్లకొండ శ్రీనివాస్, కురిమిల్ల శ్యామ్, ఇప్పలపల్లి రమేష్, అక్కపెల్లి నరేష్, ఇప్పాల నరేష్, పల్లాపు రమేష్, పవన్ కుమార్, మధుకర్, నూతి వెంకటేశ్వర్లు, శివ, మహేష్ పాల్గొన్నారు.



# భూభారతిపైనే రైతుల ఆశలు

### రాష్ట్రంలో భారీగా భూ సమస్యలు.. 8 లక్షలకు పైగా దరఖాస్తులు

**హన్మకొండ బ్యూరో (ప్రభాత వార్త) :** తెలంగాణ రాష్ట్రంలో తలపెట్టిన రెవెన్యూ సదస్సులు ఇటీవల ముగిసిన విషయం తెలిసిందే. భూ సమస్యలపై 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. 3 దశల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భారీగా అప్లికేషన్లు వచ్చాయి. సమస్యల పరిష్కారానికి ఆగస్టు 15వ తేదీని డెడ్ లైన్‌గా నిర్ణయించారు. రాష్ట్రంలో ముగిసిన రెవెన్యూ సదస్సులురెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు భారీగా వెల్లువెత్తాయి. కొత్త రెవెన్యూ చట్టం భూభారతి అమల్లోకి వచ్చాక తెలంగాణ సర్కార్.. చేపట్టిన మూడు విడతల సదస్సుల్లో 8 లక్షలకుపైగా దరఖాస్తులు అందాయి. ఏప్రిల్ 17 నుంచి 30 వరకు నాలుగు మండలాల్లో ముందుగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆ తర్వాత రెండో దశ కింద మరో 28 మండలాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మూడో విడతగా మిగిలిన మండలాల్లో నిర్వహించారు. రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు ముఖ్య వివరాలు..ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆరోజు నుంచే రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ చట్టాన్ని దశల వారీగా అమలులోకి తీసుకువచ్చారు. మొదటి దశలో ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు 4మండలాల్లో నిర్వహించిన 72 రెవెన్యూ సదస్సుల్లో 12వేల దరఖాస్తులు అందాయి. ఆ తర్వాత రెండవ దశలో మే 5వ తేదీ నుంచి 28 మండలాల్లో నిర్వహించిన 414 సదస్సుల్లో 46 వేల దరఖాస్తులు అందాయి. సాదాబైనా మాల అంశం మినహా సుమారు 60 శాతంపైగా సమస్యలకు పరిష్కారం చూపారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో 10,239 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి 8 లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఇందులో 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెం 61వేలు, వరంగల్ 54 వేలు, జయశంకర్ భూపాలపల్లి 48వేలు, నల్గొండ 42 వేల దరఖాస్తులు అందాయి. రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులను పంపిణీ చేశారు. స్వీకరించిన వాటికి రశీదులను అందజేశారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మిగిలిన వాటిని కూడా త్వరిత గతిన నమోదు చేయాలని మంత్రి పొంగులేటి ఇటీవల అధికారులను ఆదేశించారు.

### బయక్కపేట ఆశ్రమహైస్కూల్‌లో

# విద్యా ప్రగతికి బాటలు,,,!!

**తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 25**

జిల్లాకేంద్రానికి మారుమూల ప్రంలో ఉన్నప్పటికి బయక్కపేట ఆశ్రమహైస్కూల్ లో విద్యాప్రగతికి బాటలువేస్తున్నారు. ములుగుజిల్లాలోని తాడ్వాయిమండలం బయక్కపేటలో లోగల గిరిజన ఆశ్రమహైస్కూల్ నడుస్తుంది. గతంలో మాదిరి కాకుండా హెడ్మాస్టర్ ఐలయ్య పటిష్టమైన ప్రణాళికతో కార్యాచరణ రూపొందించారు. ప్రతిభవంతులైన ఉపాద్యాయుల చేతవిద్యాబోదన చ్తున్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదుగుటకు సౌష్టికరమైన ఆహరం సమకూర్చుతున్నారు. పచ్చనిచెట్లు ఆహల్లాదకరమైన వాతావరణలో విద్యార్థులు పెరుగుతున్నారు ఇంటింటా పర్యటించి విద్యార్థులను పాఠశాలకు వచ్చేవిదంగా అవగాహన కల్పించారు అన్నివిదాలుగా సౌకర్యాలతో ఆశ్రమహైస్కూల్ నడుస్తుంది. విద్యార్థులను ప్రతిభవంతులుగా తీర్చిదిద్దుటకు నెలలో మూడుదపాలుగా ప్రతిభపరీక్షలను నీర్వహించుటకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు హెడ్మాస్టర్ తెలిపారు క్రీడల్లో నిపుణ్యత పెరిగెందుకు శిక్యణ ఇస్తున్నారు. ప్రతీరోజు స్టడీహవర్స్ ను పెట్టి ఉపాద్యాయుల పర్యవేక్షణ ఉంటుంది జీల్లాస్తాయిలో విద్యార్థులు రాణించుటకు ఖో ఖో ,ఖబడ్డీ అర్చరీ, వ్యాసరచన ఉపాన్యాస పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బోదించిన అంశాలపై ప్రతిభ క్లాసులు ఉంటాయని తెలిపారు. విద్యార్థులకు చదువేకాకుండా ఆట,పాటలను నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాస్తాయిలో పాఠశాల ఎదిగేందుకు ఎంతొకృషిచేస్తున్నట్లు తెలిపారు. బయక్కపేట ఆశ్రమలో చదివేవిద్యార్థులు ఈ ఏడాది చదువుల్లో విజయదుందుబి గా విజయపథంలో నడిసెందుకు అన్నివిదాలుగా కృషిచేస్తున్నారు గిరిజన విద్యార్థులు అభివృద్ధికి అధికారులు కూడప్రొత్సహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు మాజిసర్పంచు వార్డునెంబర్లు గ్రామస్తులు కూడ తనవంతు కృషిచేయలని కోరుతున్నారు. ఐటిడీ ఏ అదికారులు పాఠశాల అభివృద్ధికి చర్యలుచేపట్టాలని కోరుతున్నారు.



## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, జూన్ 25, ప్రభాతవార్త*



ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో బుదవారం ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడి పాలనలో అమలవుతున్న అప్రకటిత ఎమర్జెన్సికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు. 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రజల ప్రజాస్వామ్య హక్కులను తుంగలో తొక్కి దేశంలో ఎమర్జెన్సీ విధించి ప్రతిపక్ష పార్టీ నేతలను, కార్యకర్తలను నిర్భందించి నెలల తరబడి జైల్లో పెట్టారన్నారు. సిపిఎం నాయకులపై తీవ్ర నిర్భందం ప్రయోగించిందన్నారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు దేశంలో పోరాటాలు చేశామని పోరాటాలకు తలొగ్గి 21 నెలలు అమలులో ఉన్న ఎమర్జెన్సీని ఎత్తివేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కపెల్లి సుధాకర్, బోల్ల సాంబయ్య, పుచ్చకాయల నర్సింహారెడ్డి, కొంగర నర్సింహస్వామి, పల్లె నర్సింహారెడ్డి, తాళ్లపెల్లి రవి, నల్లగొండ మొగిళి, పుచ్చకాయల మహేందర్‌రెడ్డి, దొనపాటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక స్థలం కాపాడాలంటూ తహసీల్దార్‌కు వినతి

*చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త*



స్మశానవాటిక స్థలాన్ని కాపాడాలంటూ చెన్నారావుపేట గ్రామశివారు నెంబర్‌వన్ కాలని వాసులు బుదవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కాలనిలో సర్వే నెంబర్ 356/174లో సుమారు 3 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉండేదన్నారు. అట్టి స్థలాన్ని స్మశానవాటికగా వినియోగించుకునే వారమన్నారు. కాగా కొద్ది రోజుల నుండి ఇట్టి స్థలం క్రమేణా ఆక్రమణకు గురవుతుందన్నారు. దీనిపై తక్షణమే అధికారులు స్పందించి విచారణ చేపట్టి న్యాయం చేయాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలని పెద్దలు బర్ల దేవదాసు, సాదునర్సింగరావు, ఆకులపెల్లి ఉప్పలయ్య, బర్ల స్వామి, నర్మెట్ట సాంబయ్య, సాదురాజు, సింగిరెడ్డి అనిల్, జంగిలి రాజేష్, మాదాసి ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## వైన్‌షాపులో మధ్యానికి బానిసలు

**-షాపును తరళించాలని ఉప్పరపల్లి గ్రామస్తుల ఆగ్రహం**

*చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త*

పాడిపంటలు ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్తిగా వ్యవసాయంపైన్నే ఆధారపడే గ్రామంలో ఏర్పాటు చేసిన మద్యంషాపుతో ఎన్నో అనర్థాలు వస్తున్నాయని మండలంలోని ఉప్పరపల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రధాన రహదారి చెంతనే నివాసాల మధ్యలో ఉన్నటువంటి మధ్యం షాపుకు ఎంతో మంది బానిసలుగా మారుతున్నారన్నారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దగ్గరై విలువైన కాలాన్ని వృదా చేసుకుంటున్నారన్నారు. అంతేగాక పరిసర ప్రాంతాల వాసులు, ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేగాక ఇతర గ్రామాల వారు వచ్చి మధ్యం సేవించి వెళ్లే క్రమంలో ప్రమాదాలు సైతం జరిగాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి గ్రామం నుండి వైన్ షాపును చెన్నారావుపేట మండల కేంద్రానికి తరళించాలని లేనిపక్షంలో ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.



## అందరు ఉన్న గ్రామపంచాయతీలోనే నివాసం

*చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త*



కనిపెంచిన కొడుకులు ఉన్నప్పటికి వారు పట్టించుకోక పోవడంతో ఓ వృద్దురాలు గ్రామపంచాయతీలోనే జీవనం సాగిస్తున్న దుస్థితి మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వెల్దె లక్ష్మికి ఇద్దరు కుమారులు నలుగురు కుమార్తెలు ఉన్నారన్నారు. వారందరిని పోషించి పెళ్ళిల్లు చేసిందన్నారు. ఇందులో కుమారులు వెల్దె సదానందం, వెల్దె శ్రీనివాస్‌లకు తన ఆస్తులను పంచి ఇచ్చిందన్నారు. ఆ ఇరువురు ఇటీవలే నూతన ఇంటి నిర్మాణాలు చేసుకున్నారన్నారు. ఈ క్రమంలో తల్లికి మాత్రం ఎలాంటి ఇంటిని నిర్మించక వదిలేశారన్నారు. కుమారులు తల్లిని ఇంట్లో ఉండనివ్వకపోవడంతో గత్యంతరం లేక వృద్దురాలు వీదిన పడింది. దీంతో సమీపంలోని గ్రామపంచాయతిలోనే నివాసం ఉంటూ జీవనం సాగిస్తుంది. ఓ పక్క వర్షాలు, మరోపక్క కన్న కొడుకులే దూరం చేయడంతో అందరు ఉన్న అభాగ్యురాలును అయ్యానంటూ కన్నీరు పెట్టుకుంటుంది. దీనిపై సంబంధిత పోలిసులు కాని అధికారులు కాని స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ధర్నాను విజయవంతం చేయాలి

*చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త*

విద్య పరిరక్షణ కోసం ఈ నెల 27న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టినధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఈ మేరకు బుదవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని విచ్చిన్నం చేసేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయన్నారు. ఇలాంటి విధానాలను అడ్డుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. విద్యరంగానికి అధిక నిధులు కేటాయించి బలోపేతం చేయాలన్నారు. కాగా ఈ మహాధర్నాలో ఉపాధ్యాయులు, మేదావులు ఈ సదస్సుకు తరళిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉమశంకర్, యాకయ్య, కొమురయ్య, రవి, వెంకటేశ్వర్లు, కట్టస్వామి, మంజులరాణి తదితరులు పాల్గొన్నారు.

## గొల్ల కురుమల ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ

*ఖానాపురం, జూన్ 25, ప్రభాతవార్త*



మండలంలోని కొత్తూరు గ్రామంలో గొల్ల కురుమల ఆత్మగౌరవ సభ పోస్టర్‌ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆబోతు రాజుయాదవ్ బుదవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 18 నెలలుగా గొల్ల కురుమలకు మంత్రి పదవి ఇవ్వకుండా గొల్ల కురుమలను చులకనగా చూస్తుందని ఇలాంటి ఘటన ఇలాంటి చర్య 60 ఏళ్లుగా ఎన్నడూ జరగలేదని ఇప్పటికైనా గొల్ల కురుమలు మేల్కొని కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం చేయాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ నాయకులు కోరె సుధాకర్, బూస అశోక్, ఆబర్ల విక్రమ్, మర్రి ప్రశాంత్, ఆబోతు రవికుమార్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం బైక్ ఢీ ఇద్దరు యువకుల మృతి

*చిట్యాల, జూన్ 25 ప్రభాతవార్త :*

మండలంలోని ఏలేటి రామయ్య పల్లి గ్రామ శివారు మూలమలుపు వద్ద ఎదురెదురుగా వస్తున్న డీసీఎం, బైక్ ఢీకొని ఇద్దరి యువకులు మృతి చెందిన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కైలాపూర్ గ్రామానికి చెందిన సకినాల కుమార్ (25), నవాబుపేట గ్రామానికి చెందిన ఎండి అకిమ్ (19) అనే ఇద్దరు యువకులు బైకుపై చిట్యాల వైపు వెళుతున్నట్లు చెప్పారు. చిట్యాల నుండి నవాబుపేట వైపు డీసీఎం వ్యాను వెళుతుండగా ఎదురుగా వచ్చిన బైకు రిలేటి రామయ్య పల్లి గ్రామ శివారు మూలమలుపు వద్ద ఎదురెదురుగా డి కొన్నట్లు చెప్పారు. ఈ ప్రమాదంలో బైకుపై వస్తున్న ఇద్దరు యువకులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతదేహాలను మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు యువకుల మృతితో కైలాపూర్, నవాబుపేట గ్రామాలలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# నేరాలు-దారుణాలు

## తాడ్వాయిలో విలేకరిపై దాడి అనైతికం మండల కేంద్రంలో జర్నలిస్టులు నిరసన

*గణపురం జూన్ 25 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే పత్రిక విలేకరులపై దాడి చేయడం అనైతికమైన చర్య అని మండల జర్నలిస్టులు, విద్యావంతుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాదండి దేవేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కుమారస్వామి లు అన్నారు. తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం జరిగిన దాడులు నిరసిస్తూ మండల కేంద్రంలోనీ చౌరస్తాలో బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛ భారత రాజ్యాంగంలో ఒక భాగమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే పత్రిక విలేకరులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సరికాదన్నారు. సమాజ హితం కోసం విలేకరులు స్వేచ్ఛపూరిత వాతావరణంలో పని చేసే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని కోరారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు యాదగిరి, శ్రీనివాస్, రవి, రామకృష్ణ, కుమార్, కిషోర్, మురళి, వెంకట్, రమేష్, విష్ణు, బాబు, శంకర్, ఎల్లయ్య, తదితరులు ఉన్నారు.

## పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదు

**టేకుమట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రశాంత్**

*టేకుమట్ల, జూన్ 25: ప్రభాతవార్త*



పత్రికా స్వేచ్ఛను హరించడం సరికాదనీ, ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేకరి చల్లకొండ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేసి వెంటనే ఆరెస్టు చేయాలని టేకుమట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దాసారపు ప్రశాంత్ బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రతికూల వార్తలు రాసాడనే నేపంతో విలేకరిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై దాడి చేసి, తన విధులకు ఆంటకం కల్గించడాన్ని టేకుమట్ల ప్రెస్ క్లబ్ పక్షాన ఖండిస్తున్నామన్నారు. ప్రతికా స్వేచ్ఛను హరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను వెంటనే ఆరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిల్లలు మారకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

*దుగ్గొండి, జూన్ 25, ప్రభాతవార్త*



పిల్లలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని రూరల్ సిఐ సాయిరమణ అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాలపూలే గురుకుల పాఠశాలలో బుదవారం డ్రక్స్ నిర్మూళన నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా డ్రక్స్ తీసుకున్నట్లయితే వెంటనే పోలిసులకు సమాచారం ఇవ్వాలన్నారు. డ్రక్స్ తీసుకొని అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి నీరు పోశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనంపై పోటిలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ చల్లా సతీష్, స్థానిక ఎస్ఐ రావుల రణదీర్, ఎక్సైజ్ ఎస్ఐ శార్వాణి, ఉపాధ్యాయులు మానస, శ్రీలత, సమత, రాజు, శబాన, ఆయేష, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

# జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి హేయమైన చర్య

**-కాటారం కూడలిలో ధర్నా, రాస్తారోకో**

**-నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన జర్నలిస్టులు**

**-దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని, ప్రభుత్వం నిందితులను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో బుధవారం కాటారం సబ్ డివిజన్‌కు చెందిన జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ పలు నినాదాలు చేశారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ..శ్రీకాంత్ రెడ్డిపై మంగళవారం సాయంత్రం కొంతమంది దుండగులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలే కానీ భౌతిక దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. శ్రీకాంత్ రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేసి ప్రభుత్వాలు వాటి అమలుకు కృషి చేయాలన్నారు. నిరసన తెలిపిన వారిలో జర్నలిస్టులు దావు రాంరెడ్డి, తాటి బాపు గౌడ్, సమ్మయ్య, అరిగెల జనార్ధన్ గౌడ్, కాటారం సబ్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పెండ్యాల రంజిత్ కుమార్, గైని రమేష్ కుమార్, చీర్ల శ్రావణ్ కుమార్, కట్ల రవి కుమార్, రాజిరెడ్డి, మంత్రి రాజబాపు, గజ్జెల రాజయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి పిరికిపంద చర్య

**-దాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలి**

**-ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పెండ్యాల రంజిత్ కుమార్**

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



ములుగు జిల్లా తాడ్వాయి మండలం జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి పిరికిపంద చర్య అని, దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కాటారం సబ్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పెండ్యాల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పత్రికలో వార్త రాసినందుకు కొందరు వ్యక్తులు జీర్ణించుకోలేక జర్నలిస్టు శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం జరిగిందని, ఇట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న అవకతవకలను, లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై సైతం దాడులు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామిక చర్య అని, దాడులు చేసిన వారిని వెంటనే కఠిన శిక్షించాలన్నారు. ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని, దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేసి శిక్షించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకపోతే మరెవరికి స్వేచ్ఛ ఉంటుందని అన్నారు.

## డిఎస్పీని కలిసిన గౌడ సంఘం నాయకులు

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*




ఇటీవల కాటారం డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణను బుధవారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి, దామెరకుంట మాజీ ఎంపీటీసీ మారగోని శంకర్ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు, ధన్వాడ మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం డిఎస్పీ సూర్యనారాయణకు మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై దాడి చేయడం సరికాదు

**-నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలి**

**-తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్**

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శ్రీకాంత్ రెడ్డిపై మంగళవారం సాయంత్రం కొంతమంది కలిసి దాడి చేయటం సరికాదని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అన్నారు. ఈసందర్భంగా కాటారంలో మాట్లాడుతూ..ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులపై దాడులు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే కూర్చొని మాట్లాడాలే తప్ప, దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తుందని, దాడికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు పోలీసులను కోరారు. లేనిపక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పీక కిరణ్ పిలుపునిచ్చారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

*మల్హర్‌రావు, జూన్ 25, ప్రభాతవార్త*



మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శభాష్ నగర్‌కు చెందిన పిల్లమారి ఆనంద్ అనే రైతుకు చెందిన దుక్కిటెద్దు మేత కోసం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోకి వెళ్లగా ప్రమాదమాతవశాత్తు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు 50వేల రూపాయలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్న దశలో విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందడం తీవ్ర నష్టం కలిగించిందని ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు ఆనంద్ కోరారు.

## ఆర్థిక ఇబ్బందులతో గడ్డిమందు తాగిన దొబ్బలపాడు వాసి

**-చికిత్స కోసం ఇప్పటికే రూ.5లక్షలు..**

**-చికిత్స కొనసాగించే అంత ఆర్థిక స్తోమత లేదని వెల్లడి**

**-దాతలు ఆదుకొని జయరాజు ప్రాణాన్ని కాపాడాలని వేడుకోలు**

*మహాముత్తారం, జూన్ 25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం దొబ్బలపాడు గ్రామానికి చెందిన అజ్మీర జయరాజు వ్యవసాయం చేసుకుంటే సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్నాడు. గత సంవత్సరంలో వేసిన పంట సరిగా పండక అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యవసాయం మీద ఉన్న మక్కువతో అప్పు తెచ్చి మరి వ్యవసాయం చేశాడని, ఆశించిన దిగుబడి రాక అప్పులు మిగిలాయన్నారు. దీంతో ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా క్రుంగిపోయి గడ్డిమందు తాగినట్లు తెలిపారు. కుటుంబసభ్యులు వెంటనే హన్మకొండలో గల ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేసినట్లు తెలిపారు. కాగా చికిత్స కోసం ఇప్పటికే రూ.5లక్షలు అయ్యాయని, వ్యవసాయం చేసే తమకు ఇంకా చికిత్స కొనసాగించే అంత ఆర్థిక స్తోమత లేదని అన్నారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9014337404తిరుపతి అనే దానికి సంప్రదించవచ్చని లేదా నేరుగానైనా సంప్రదించాలని కోరారు. ప్రభుత్వం, దాతలు ఎవరైనా ఉంటే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## రేపు 'సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం'

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల అయ్యప్ప పంక్షన్ హాల్‌లో ఈనెల 27న(రేపు) ఉదయం 11గంటలకు 'సంస్థాగత నిర్మాణ సన్నాహక సమీక్షా సమావేశం'ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, రాష్ట్ర వాణిజ్య ప్రమోషన్ కార్పోరేషన్ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి, కెయుడిఏ ఛైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అబ్జర్వర్ లింగజీ హాజరవుతున్నారని తెలిపారు. కావున ఇట్టి సమావేశానికి ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, గ్రామ కాంగ్రెస్ శాఖల అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ అభిమానులు తప్పకుండా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభాకర్ రెడ్డి కోరారు.

## గాంధీ భవన్ లో ప్రజా వినియోగ కార్యక్రమం

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం మరియు కార్పోరేషన్ లకు వివరించడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గాంధీభవన్లో బుధవారం ప్రజాప్రతినిధుల కార్యక్రమంలో నిర్వహించింది. కాగా బుధవారం టిపిసిసి చీఫ్ సూచనల మేరకు తెలంగాణ కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ ప్రసాద్ మరో కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ ప్రజలు స్థానికుల నుండి వినతులను స్వీకరించారు.



## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు.ఈరోజు యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు పుల్ల అశోక్ అధ్యక్షతన జరిగిందిఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు నష్టం చేసే విధంగా రూపొందించారని ఆయన అన్నారు. దీనితో కార్మికులకు సమిష్టి వేరసారాల హక్కు యూనియన్ పెట్టుకునే హక్కు సామాజిక భద్రత లాంటివి లేకుండా పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి అందరికీ వెల్ఫేర్ పార్టీ ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన హమాలిలకు 25




లక్షలు నష్టపరిహారం సహాజమరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వమే హమాలీలకు గుర్తింపు కార్డులు ఈఎస్ఐపిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమస్యల సాధన కోసం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హోమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షు ప్రధాన కార్యదర్శి సంఘాల మొగిలి, బోట్ల చక్రపాణి, జిల్లా నేతలు ఇనుగాల సుదర్శన్, ల్యాదల విజేందర్, మంతపురి సదానందం, మామిళ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర మందారాలు" తెలుగు సినిమా షూటింగ్

*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జనగాం జిల్లా పెంబర్తి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ ఛండికా సోమేశ్వర స్వామి దేవస్థానములో జరిగిన " ఎర్ర మందారాలు" తెలుగు సినిమా ప్రారంభోత్సవంలో నిర్మాత వై. జగన్ ఆహ్వానం మేరకు ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు ప్రత్యేక పూజలో పాల్గొని సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షి ంచారు.తొలి ప్రయత్నంలో వేణు స్నేహితుడు "ఎర్ర మందారాలు" తెలుగు సినిమా నిర్మాత యెలికట్టె జగన్నాథం గౌడ్ మణికంఠ ఫిలింస్ పై నిర్మిస్తూ రాజ్ కుమార్ కథానాయకుడిగా యుగేందర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తెలుగు సినిమా అందర్నీ ఆకట్టుకుంటుందని, ఆహ్లాదపరుస్తుందని, మనసుకు హత్తుకుంటుందని వేణు అన్నారు. బలమైన కథతో త్వరలో మీ ముందుకు రాబోతున్న ఎర్ర మందారాలు సినిమా సంచనాలతో రికార్డ్ సృష్టిస్తుందని కావున వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు,



ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యోగులతో పాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలు ఆదరించి విజయవంతమైన సినిమాగా నిలిపి ఓరుగల్లు కళాకారులను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ప్రారంభోత్సవంలో ఆర్టీసీ బీసీ సంఘం నర్సంపేట డిపో అధ్యక్షుడు కందికొండ మోహన్ పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు.ఈరోజు జిల్లా లేబర్ అధికారికి గారికి యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ... దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు నష్టం చేసే విధంగా రూపొందించారని ఆయన అన్నారు. దీనితో కార్మికులకు సమిష్టి వేరసారాల హక్కు యూనియన్ పెట్టుకునే హక్కు సామాజిక భద్రత లాంటివి లేకుండా పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హమాలి అందరికీ వెల్ఫేర్ పార్టీ ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు పైబడిన వారికి తొమ్మిది వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదంలో మరణించిన హమాలిలకు 25 లక్షలు నష్టపరిహారం సహాజమరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. హమాలీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు ప్రభుత్వమే హమాలీలకు గుర్తింపు కార్డులు ఈఎస్ఐపిఎఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. ఈ సమస్యల సాధన కోసం జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని హోమాలి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సంఘాల మొగిలి, జిల్లా నేతలు ఇనుగాల సుదర్శన్, ల్యాదల విజేందర్, మంతపురి సదానందం, మామిళ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అర్హాత కలిగిన వారికీ జనజాతి గౌరవ్ రేలో గ్రామసభ

*రాయపర్తి ప్రభాత వార్త జూన్ 25*

ఈరోజు జగన్నాథ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అమలు అవుతున్న పథకాల అమలు మరియు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే గుర్తింపు కొరకు జనజాతీ గౌరవ్ రెళో గ్రామ సభ నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీకు ఉన్న సమస్యలను మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కొరకు అర్హత ఉంటే అట్టి పథకాల కొరకు ఈ గ్రామ సభలో సంబంధిత శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. మిగిలిన అధికారులందరూ వారి యొక్క శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలు మరియు దరఖాస్తు చేసుకునే విధానం గురించి వివరించారుఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వెటర్నరీ డాక్టర్ శృతి,, పల్లె దవాఖాన డాక్టర్ అనిత , ఏపీఎం కిరణ్ కుమార్, ఏపీ ఓ కుమార్, జగన్నాథపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పద్మావతి, బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బంది , సివిల్ సప్లై డిటీ మధుసూదన్ పాల్గొన్నారు. మరియు పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ స్వామి కార్తీక్ రెడ్డి విజయేందర్, శాంతిరాజు, వినోద్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు సీఏ లు పాల్గొన్నారు.



## రాయపర్తి పోలీస్ స్టేషన్లో సందర్శించిన సిపి

*రాయపర్తి ప్రభాతవార్త జూన్*

25 మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వరంగల్ కమిషన్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ స్టేషన్లో సందర్శించారు. అనంతరం స్టేషన్లో రికార్డులను ఆయుధాలను మండలంలో ఉండబడే కేసులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు తక్షణమే పరిష్కార మార్గంలో పనిచేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట జనగాం వేస్ట్ జోన్ డిసిపి రాజమహేందర్ నాయక్, వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య ,సిఐ కొమ్మూరి శ్రీనివాస్, ఎస్సై ముత్యం రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## డైట్ కాలేజీ,హన్మకొండలో డి ఈఈ సెట్ అభ్యర్థులకు ప్రవేశాలు షెడ్యూల్

*ప్రభాతవార్త విద్యా విభాగం*

హన్మకొండ జూ్ 25 :కన్వీనర్ డీఈఈ సెట్ 2025 తెలంగాణ రాష్ట్రం, మరియు ఎస్.సి.ఇ.ఆర్.టి. టిజి హైద్రాబాద్ ఆదేశానుసారంగా 2025 2027 విద్యా సరౌ నకు గాను డిప్లొమా ఇన్ ఎలి మెంటరీ ఎడ్యుకేషన్ (డి.ఎం.ఇడి) మరియు డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ (డి ప్రీ స్కూల్) సాధించి,ఇంతకు ముందు సర్టిఫికేట్లను పరిశీలింప జేసుకొనని వారు తమ సర్టఫికేట్ల పరిశీలనకుగాను తేది. 2762025 ఒరిజనల్ సర్టిఫికెట్లు,అనగా డీఈఈ సెట్ 2025 ర్యాంక్ కార్డు,ఎస్ఎస్సి, ఇంటర్ మెమోలు, 4వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గల స్టడీసర్టిఫికెట్స్, కుల, ఆదాయ మరియు టి.సీ, ఎన్.సి.సీ, స్పోర్ట్స్, పీహెచ్ సీ ధృవ ప్రతులతో వచ్చి ప్రభుత్వ డైట్. వరంగల్ నందు పరిశీలింప జేసుకోవాలని ప్రిన్సిపాల్. డా, అబ్దుల్ హై ఒక ప్రకటనలో తెలియజేసారు. అదేవిధంగా, ఫేజ్1 కాన్సిలింగ్ వెబ్ ఆప్షన్లో భాగంగా జులై 27 వరకు వేరిఫికేషన్ పూర్తి చేసకున్న అభ్యర్థుల్కు ఫేజ్లో ఆయా డైట్లలో సీటు పొందిన అభ్యర్థులు స్లయిడింగ్ కొరకు మరియు ఫేజ్ వెట్ అప్షన్లను పెట్టని అభ్యర్థులు సైతం జులై 28 నుండీ 30 వరకు వెబ్ ఆప్షన్లను ఇవ్వవలసి ఉంటుందని, వెబ్ ఆప్షన్లను జులై 1న ఎడిట్ చేసుకో వచ్చుని, రిజర్వేషన్, మెరిట్ ప్రకారం జులై 5, 6న సీట్ల కేటాయింపు , వారు సంబంధింధిత డైట్లలో జులై 7న జాయిన్ కావాలని తెలిపారు

## బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడీ జన్మదిన వేడుకలు



*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

బీసీ ఆజాద్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా ఘనంగా జిల్లా కేంద్ర లో వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్ల ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర లో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు కుడికాల భాస్కర్ మాట్లాడుతూ. జక్కన్న సంజయ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. అనునిత్యం బీసీల హక్కుల కోసం పోరాడుతున్న యోధుడు అని అభివర్ణించాడు, బీసీల కోసం దేశంలోనూ రాష్ట్రంలోనూ బీసీల కులగణన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమర నిరాహార దీక్ష చేసి చావు చివరి అంచుల వరకు వెళ్లి కుల గణన సాధించిన వీరుడని , ప్రస్తుత పరిస్థితుల్లో బీసీలకు కోసం మేమెంతో మాకు అంత సాధించాలనే అనే ఉద్దేశంతో బీసీలను చైతన్య పరుచుతూ గ్రామ గ్రామాన చైతన్యపరచాలని కొండ లక్ష్మణ్ బాపూజీ జన్మస్థలమైన వంకాడి నుండి అలంపూర్ వరకు రథయాత్ర నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన తర్వాతనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు గజవెల్లి మనోహర్, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు మ్నోడ కవిత, వరంగల్ జిల్లా మహిళ విభాగంఅధ్యక్షురాలు స్వరూప, హనుమకొండ జిల్లా మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి బొంగు లక్షి ్మ, జిల్లా నాయకురాలు సరస్వతి, రమాదేవి, లక్షి ్మ, జిల్లా నాయకులు గాండ్ల సంతోష్ విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలలో తనిఖీలు

మెడికల్ కాలేజ్, టీచింగ్ హాస్పిటల్ లో సౌకర్యాల పరిశీలన.
సౌకర్యాల సేవలను ఆరా తీసిన జి.ఫణీందర్ రెడ్డి,
ఐఏఎస్.ఎండి టిజిఎంఎస్ఐడిసి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త,** బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో తనిఖీలలో భాగంగా స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని రాష్ట్రం నుండి విచ్చేసిన పరిశీలక బృందం ఎండి టిజిఎంఎస్ఐడిసి జి.ఫణీందర్ రెడ్డి, ఐఏఎస్,డాక్టర్ రాజారావు ప్రిన్సిపాల్ ఉస్మానియా మెడికల్ కాలేజ్ ,మెంబర్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వరంగల్, టిజి ఎంఎస్ ఐడిసి ఇంజనీర్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి సౌకర్యాల గురించి సేవలను పరిశీలించారు.ఈ పరిశీలక బృందం వైద్య కళాశాలలో ఎన్ఎంసి నిబంధనకి సంబంధించి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా విషయాలపై క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని బయోకెమిస్ట్రీ , డిమాన్స్ట్రేషన్ రూమ్, ఫిజియాలజీ ,ఫిజియాలజీ ల్యాబ్, హిస్టాలజీ ల్యాబ్ , డిస్సెక్షన్ హాల్, మ్యూజియం, ఎంబ్లమింగ్ రూమ్, ఇస్టో పేతాలజీ ల్యాబ్, గర్ల్స్ బాయ్స్ హాస్టల్స్ ,లెక్చర్ హాల్ వన్ ,లెక్చర్ హాల్ టు , లైబ్రరీ మొదలగు అన్ని డిపార్ట్మెంట్లను ప్రత్యేకంగా పరిశీలించి వాటికి సంబంధించి వివరాలను ప్రిన్సిపల్ డాక్టర్ మోహన లాల్, వైస్ ప్రిన్సిపల్



డాక్టర్ లక్ష్మి అన్ని విభాగాల వివరాలను తెలిపారు.వైద్య కళాశాలలో లేని సౌకర్యాలను గురించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని,యన్ ఎం సి నిబంధనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో సేవల గురించి ఆరా తీశారు. జనరల్ ఆస్పత్రిలోని అన్ని ఓపి ,ఐపి, ప్రసవ సేవలను, ల్యాబ్లను, పిల్లల వార్డు పురుషుల, స్త్రీల, సాధారణ వార్డులను, క్యాజువాలిటీని, ఆపరేషన్ థియేటర్లను వివిధ స్పెషలిస్టుల సేవలను విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎంఎన్సి అనుసరించి లేని సౌకర్యాల కోసం ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

## జర్నలిస్టు పై దాడి హేయమైన చర్య

కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన..
యూనియన్‌లకు అతీతంగా ప్రింట్,
ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మౌన నిరసన.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తాడువాయి మండల విలేఖరిగా ప్రముఖ దినపత్రికలో పనిచేస్తున్న వల్లగొండ శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా యూనియన్‌లకు అతీతంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ములుగు జిల్లా వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో, అన్ని మండలాలలో నిరసన తెలిపారు.పత్రికా స్వేచ్ఛపై విరుచుకుపడే దాడుల్ని తిప్పి కొట్టేందుకు ములుగు జిల్లా జర్నలిస్టులు నలుపు బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లాలోని అన్ని యూనియన్‌లకు అతీతంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు మౌన నిరసన తెలిపిన అనంతరం విలేఖరి వల్లగొండ శ్రీకాంత్ రెడ్డిపై హత్యయత్నానికి పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అహర్నిశలు పని చేస్తున్న విలేకరులపై దాడి చేయడం హేయమైన చర్య అని,నిజాలను నిర్భయంగా వెలికి తీసే పత్రికా ధర్మాన్ని అణిచివేయాలనే ప్రయత్నంగా దీనిని పరిగణించాలని అన్నారు.జర్నలిస్టులు ప్రజలతో ప్రభుత్వానికి మధ్య వారధులుగా వ్యవహరిస్తున్నారని, వారిపై దాడి అనేది స్వేచ్ఛా వాతావరణానికి విఘాతం కలిగించే చర్య అని, జర్నలిస్టులు భయపడకుండా సమాజ హితంతో పనిచేయాలంటే, ప్రభుత్వం వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత వహించాలి అని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో షఫీ అహ్మద్, పిట్టల మధు, బొమ్మనబోయిన పృథ్వీరాజ్, బైకాని నటరాజ్,గాదె సుమన్, బిక్కునూరి సుమన్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి

సివిల్ సప్లై జిల్లా మేనేజర్ కి వినతిపత్రం.
తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి
ఎం డి అంజాద్ పాషా డిమాండ్.

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలోని ఈ సంవత్సరం ఈ ఆసంగి సన్నధాన్యం. సుమారు 33, 776,360,33 వేల 776 క్వింటాలు. ఆయా సెంటర్లో ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఆ ధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని. సివిల్ సప్లై జిల్లా అధికారి కి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ భాష పాల్గొని మాట్లాడుతూ ఆయా సెంటర్లో ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి. రెండు నెలలు దాటుతున్న నేటి వరకు బోనస్ డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ధాన్యం డబ్బులు సకాలంలో చెల్లించి రైతులను ఆర్థిక ఇబ్బందుల నుండి దూరం చేయాలని ప్రభుత్వం ను డిమాండ్ చేసినారు. ప్రభుత్వం రైతు నేస్తం పేరుతోనే రైతులందరిని గందరగోళానికి గురి చేస్తూ మోసం చేస్తున్నారన్నారు. కావున సన్నధాన్యం బోనస్ డబ్బులు వెంటనే చెల్లించి. అమాలి ఖర్చులను కూడా రైతులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేనిచో రైతులందరిని సమీకరించి ఆందోళన పోరాటాలను కుదురుతం చేస్తామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ వినతి పత్రం కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు. బండి నరసయ్య. బోడ రమేష్. మంకిడి కృష్ణయ్య. బానోతు నారాయణ సింగ్. సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఇంజన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలతో భవిష్యత్తు చిత్తు.

లింగయ్య గౌడ్, ఎక్సైజ్ ఎస్.ఐ.
ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్పరిమానాల గురించి వాటి నిర్మూలనకై అవగాహన కార్యక్రమాన్ని ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఎస్సై లింగయ్య గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మోడల్ స్కూల్ అండ్ ఇంటర్ కాలేజ్ బందారుపల్లిలో నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాలు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రగ్స్, గంజాయి, ఓపియం మొదలైన మాదకద్రవ్యాలను వినియోగించిన, సరవర చేసిన, నిలువ చేసిన వారిపై ఎన్డీపిఎస్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు కాకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలని, మీ తోటి విద్యార్థులు ఎవరైనా గంజాయి,డ్రగ్స్ తీసుకోవడం చూసిన అధికారులకు ఫిర్యాదు చేయాలని మత్తు పదార్థాలు తీసుకునేవారు ఒంటరిగా ఉండటం, కళ్ళు ఎర్రబడటం, చేతులకు సిరంజి గుర్తులు కలిగి ఉండుట లక్షణాలను గమనించిన అధికారులకు సమాచారం అందించగలరని ఎస్ఐ చెప్పారు. సమాజంలో జరిగే అనేక నేరాలు డ్రగ్స్, గంజాయి తీసుకోవడం వల్ల జరుగుతున్నాయని నేరం నివారణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని కోరారు.మీ ఉన్నతమైన భవిష్యత్తును మత్తు పదార్థాల వలన నాశనం చేసుకోరాదని ఎస్ఐ విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై టి లింగయ్య గౌడ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దేవిక, ఉపాధ్యాయులు,విద్యార్థులు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు వార్త

## పాత్రికేయుడి పై జరిగిన దాడిని ఖండించిన ఆదివాసీ సంఘాలు...

పాత్రికేయులకు, ప్రజా సంఘాలకు రాష్ట్రం లో రక్షణ లేదు..
దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాతవార్త** ఆరవ గ్యారంటీ గా ప్రజా స్వామ్యాన్ని రాష్ట్రం లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పౌరుల పైన, పత్రికా విలేకరుల పైన, ప్రజా సంఘాల పైన దాడులు జరుగుతూ ఉంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన మంగళవారం జరిగిన దాడిని ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు అయిన చింత సోమరాజు, కుంజ మహేష్, తాటి నాగరాజు బుధవారం తీవ్రంగా ఖండించారు. వెంకటాపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ రోడ్లు భవనాల శాఖ విశ్రాంతి అతిథి గృహం యందు ఆదివాసీ నవనిర్మాణ సేన, తుడుందెబ్బ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి చింత సోమరాజు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాటి నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పైన జరిగిన దాడి అమానుషం మైనదని అన్నారు. ప్రజల సమస్యలను, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు ప్రతీకారంగా అధికార పార్టీ ముసుగు లో దాడులు చేసిన రాజకీయ గుండాలను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లన్ని అనర్హులు అయిన కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించారని రాస్తే దాడులు చేస్తారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇళ్ల లో అనేక అవకతవకలు జరిగాయని ఆదివాసీ సంఘాల నాయకులు అన్నారు. ఇటీవలే కాలంలో పాత్రికేయుల పైన దాడులు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం ఎటువంటి నివారణ చర్యలు చేపట్ట లేదని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడ్డ దుండగులను అరెస్ట్ చేసి ప్రభుత్వం తమ శుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. దుండగులను తక్షణమే అరెస్ట్ చేయక పోతే దశలు వారీగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి , ప్రభుత్వ తప్పులను ప్రజలకు తెలియజేసే పాత్రికేయులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమం లో మడకం నరేష్, ఉయిక గోపి, బొగ్గుల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన
## గట్టమ్మ వద్ద పారిశుద్ధ్య చర్యలు

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** ములుగు మండలం గట్టమ్మ దేవాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రఘు ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. వరంగల్ ఉమ్మడి జిల్లా టాబ్లాయిడ్ లో ఘట్టమ్మ వద్ద కొరవడిన పారిశుద్ధ్య చర్యలు అనే శీర్షిక బుధవారం కథనం ప్రచురితమైంది. దీనితో స్పందించిన జాకారం పంచాయతీ కార్యదర్శి ఉదయం నుండి పంచాయతీ సిబ్బందితో దేవాలయం పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని వ్యర్థపదార్థాలను తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు పంపించారు.



## జర్నలిస్ట్ పై దాడిని ఖండించిన వెంకటాపురం జర్నలిస్టులు.

తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత.



**ప్రభాతవార్త వెంకటాపురం:** ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై కొంతమంది వ్యక్తులు దాడి చేసిన ఘటన పై వెంకటాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు బుధవారం జరిగిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయులపై రాజకీయ పార్టీ నాయకుల ముసుగులో ఉన్న రౌడీల లాగా దాడులకు పాల్పడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు అలాంటి వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులపై దాడులు నివారించేందుకు ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు ఈ మేరకు స్థానిక అతిథి గృహం నుండి నిరసన ర్యాలీగా బయలుదేరి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఈ నిరసన కార్యక్రమానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంతోష్ చారి ప్రవీణ్ ప్రసాద్ రవి నాగరాజు శ్రీకాంత్ శ్యామ్ వికాస్ శేఖర్ రాజేంద్రప్రసాద్ భాస్కర్ అశోక్ చక్రి మహేష్ గణేష్ సమ్మయ్య హరికృష్ణ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పాత్రికేయుడిపై దాడికి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన వాజేడు ప్రెస్ క్లబ్

వాజేడు ప్రభాతవార్త



ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై మంగళవారం కొంతమంది వ్యక్తులు దాడి చేయడాన్ని నిరసిస్తూ వాజేడు మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దావూద్ మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు చేస్తున్న వారిపై కఠినంగా శిక్షి ంచాలని నిజాలు నిర్భయంగా రాస్తున్న పాత్రికేయులపై దాడులు చేయడం అమానుషమని ఇటువంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మరియు పోలీస్ స్టేషన్లో ఎస్సై సతీష్ కుమార్ లకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెనుమల రామకృష్ణారెడ్డి జర్నలిస్టుల నిరసనకు సంఘీభావం తెలుపుతూ పాత్రికేయుల స్వేచ్ఛకు భంగం కలిగే విధంగా దాడులు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి సతీష్, పాత్రికేయులు అరికిళ్ల వేణు బాబు, వడ్లూరి వరప్రసాద్, గార మల్లికార్జునరావు, గంటా సర్వేశ్వరరావు, కొత్తగట్టు సంతోష్ ,చిరుమర్తి మల్లికార్జున్, షేక్ మహబూబ్ పాషా, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజు వసూల్ చేస్తూ పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేసి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ములుగు జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ యాదవ్ డిమాండ్ చేశారు .బుధవారం ములుగు పట్టణంలో సమావేశం నిర్వహించి మాట్లా డారు. నిబంధనలు తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు ధనార్జనే ధ్యేయంగా అడ్మిషన్లు స్పెషల్ ఫీజులు, బస్ ఫీజులు యూనిఫామ్ పుస్తకాలు ఫీజులని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగా వేధిస్తూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. పేద ప్రజలను ప్రైవేట్ పాఠశాలలుదోపిడీ చేస్తున్న అధికారులు మాత్రం చూసి చూడనట్టు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . తక్షణమే జిల్లా అధికారులు చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాలలపై పకడ్బందీగా చర్యలు తీసుకొని దోపిడీ అరికట్టాలని మమన్ యాదవ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో సాయిరాం, పూర్ణ, శ్రీనాథ్, అఖిల్ ,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే, సీసీ కెమెరాల ఏర్పాటు.

దుంపెల్లి గూడెం గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు.

సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రతి గ్రామం ఉండాలి...

పసర ఎస్ఐ అచ్చు కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** నేరాల నియంత్రణ, నిందితులను



గుర్తించడానికి, సీసీ కెమెరాలను మండలంలో అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు గ్రామస్తుల సహకారంతో, ఏర్పాటు చేయడం జరుగుతుందని పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ అన్నారు. బుధవారం దుంపెల్లిగూడెం గ్రామంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పసర సబ్ ఇన్స్పెక్టర్ అచ్చ కమలాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమలాకర్ మాట్లాడుతూ, ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ఉండాలంటే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఉండాలని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రతి గ్రామం ఉండాలనే ధ్యేయంతో మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం అని, అందులో భాగంగా దుంపెల్లిగూడెం గ్రామంలో గ్రామస్తులను అడిగిన వెంటనే సహకరించిన సామ శ్రీనివాస్ రెడ్డి, భూక్య రాజు, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి బొల్లు యాకాంబ్రం, కొత్త రాజేందర్ రెడ్డి, పోరిక రాజు, సూదిరెడ్డి లక్ష్మారెడ్డి, బద్దం పద్మారెడ్డి,కందాల పద్మ, బానోత్ రాజేశ్వరి, తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలు ఎస్.ఐ. తెలిపారు.

## జర్నలిస్టులపై దాడి సిగ్గుచేటు

నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టును దాడి చేయడం

చేతగానితనంచేతకాని దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు

నాలుక కోస్తా అంటూ బెదిరింపులు

పాత్రికేయుడు శ్రీకాంత్ రెడ్డిపై దాడి బాధాకరం



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** ప్రతి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల పెత్తనమే కొనసాగుతోందని, ఎప్పటికైనా కాంగ్రెస్ నాయకుల అరాచకాలు బయట పడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకంగా వార్తలు రాసే విలేకరులను దాడి చేస్తూ "నాలుక కోస్తా" అంటూ బెదిరిస్తున్నారని, నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్ట్ పై దాడి చేయడం సిగ్గుచేటని బారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిగా ములుగు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గోవింద నాయక్ హాజరై మాట్లాడుతూ.. తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి పత్రిక విలేకరి శ్రీకాంత్ రెడ్డి పై దాడి హేయమైన చర్య అని, ఇందిరమ్మ ఇండ్ల వ్యవహారంలో అవకతవకలు జరిగాయని ఆంధ్రజ్యోతి వార్త పత్రికల్లో వార్త ప్రచురించినందుకు జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై దాడి బాధాకరమని అన్నారు. అనంతరం బారాస మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి మాట్లాడుతూ.. నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్ట్ లను "నాలుక కోస్తా" అంటూ బెదిరింపు చేయడం సరైనది కాదని, జర్నలిస్టులకు మా పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సమాజంలో ఎవరు తప్పు చేసినా ప్రజలకు తెలిపే బాధ్యత పాత్రికేయులపై ఉంటుందని, ప్రజాస్వామ్యంలో పాత్రికేయులకే స్వేచ్ఛ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏమిటని ఆయన ప్రశ్నించారు. రౌడీ పరిపాలన కొనసాగిస్తుంటే చూస్తూ ఊరుకోలేమని, తప్పును సరిదిద్దుకోకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడుతామని .హెచ్చరించారు. రాబోవు రోజుల్లో ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సాద యాదగిరి, భాషవేణి జ్ఞానేందర్, గడ్డమీద దేవేందర్, మాజీ ఎంపీటీసీలు ప్రభాకర్ రావు, వీరమల్లు గౌడ్, ఎస్సీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు రాజేందర్, సీనియర్ మెట్టు సురేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.




## పాత్రికేయుడు పై కాంగ్రెస్ నాయకుల దాడి హేయ మైన చర్య

దోషులపై చట్టరీత్య చర్యలు చేపట్టాలి

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా



**ఏటూర్ నాగారం జూన్ 25 ప్రభాతవార్త:** తాడ్వాయి మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నేతల దాడి హేయమైన చర్య అని ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా అన్నారు. మంగళవారం ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు శ్రీకాంత్ రెడ్డి పై జరిగిన దాడికి నిరసనగా బుధవారం ఏటూరునాగారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అఫ్జల్ పాషా మాట్లాడుతూ శ్రీకాంత్ రెడ్డి పై దాడి కి పాల్పడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించి, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అన్నారు అనంతరం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ కు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నూక ప్రభాకర్ ,చింతల పెల్లి వెంకటేశ్వర్లు, వసంత రమేష్ ,అలువాల శ్రీనివాస్, గంపల శివకుమార్, పర్వతాల లాలయ్య ,లకుమయ్య, జూపాక కృష్ణ ఎగ్గడి వెంకటేశ్వర్లు, బోడ సత్యం , వసంత రమేష్(రూరల్ ), బొ లుసాని గౌరీ శంకర్, కుదురుపాక రాజేష్, ప్రవీణ్, ప్రతాప్, దామోదర్ , తిరుమల్ ,రమేష్ ,రవి, శివ ,వీరన్న తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో మహిళ, నాలుగు పశువులు మృతి..





**వాజేడు ప్రభాతవార్త** విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన బండి రాజమ్మ (58) తన చేనుకు దగ్గరలో ఉన్న చింత చెట్టుని కూలీల సహాయంతో నరికిస్తుండగా చెట్టుకొమ్మలు అటుగా వెళుతున్న విద్యుత్ లైన్ పై పడడంతో వైర్లు తెగి అక్కడ కూర్చొని ఉన్న రాజమ్మ పై పడడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందింది. మహిళ తోపాటు అక్కడ మేత మేస్తున్న నాలుగు పశువులు మృతి చెందాయి.పాయం పాపారావుకు చెందిన ఒకటి, వాసం శ్రీనివాస్ కు చెందిన ఒకటి, పీర్ల రామస్వామికి చెందిన ఒక పశువులు మృతి చెందినట్లు గుర్తించారు.తన పత్తి చేను వద్ద అడ్డుగా ఉన్నటువంటి చింత చెట్టును తొలగిద్దామని అనుకున్న రాజమ్మ విద్యుత్ షాక్ గురై చనిపోవడం ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రాజమ్మ భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## హెల్మెట్ తప్పనిసరి ఎస్సై చల్లా రాజు

**ప్రభాతవార్త వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్ వద్ద బుధవారం వాహనదారులకు హెల్మెట్ రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ అనేది మన కుటుంబాన్ని కాపాడుతుందని, ప్రతి ఒక్క వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులను శాలువాతో సన్మానించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

గార్ల, జూన్25 ప్రభాతవార్త:



ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటు కోరుకున్న భక్తులకు కొంగుబంగారమైన గార్లమండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయం అభివృద్ధి కోసం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి పతంగి సురేష్ 25వేల రూపాయలను విరాళంగా అందజేశారు. బుధవారం స్థానిక ముత్యాలమ్మ ఆలయం ఆవరణంలో ఆలయం పూజారులకు ప్రముఖుల సమక్షంలో పతంగి సురేష్ తన తల్లిదండ్రులు పతంగి దేవోజి సక్కుబాయి జ్ఞాపకార్థం ఆలయ ఆవరణంలో మంచినీటి బోరుబావి వేయించుటకు 25వేల రూపాయలను విరాళంగా అందజేశ్వారు. ఈసందర్భంగా బోరుబావికి విద్యుత్ మోటారు అందిస్తానని మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్, సొసైటి వైస్‌చైర్మన్, టిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రకటించడం జరిగిందని ఆలయ పూజారులు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు ఆలయ పూజారులు కుమ్మరి సంఘం దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయపూజారులు కుమ్మరి సంఘం తాళ్ళూరి రవీందర్, ఎదునూరి కుమారస్వామి, అలువాల వీరన్న, రాంబాబు, సభ్యులు, దాతలు పతంగి సురేష్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రముఖులు కందునూరి శ్రీనివాస్, భక్తులు, గ్రామపెద్దలు వూరుకొండ పాండు, తదితరులున్నారు.

# వార్షిక లాభాలను వెంటనే ప్రకటించాలి

భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ2024 2025 ఆర్థిక సంవత్సరం పూర్తయిన యాజమాన్యం కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించక పోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. వెంటనే పూర్తిస్థాయిలో లాభాలు ప్రకటించి ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న కార్మికులకు లాభాల నుండి 40 శాతం వాటాను కార్మికులకు పంచాలని కార్మికుల పిల్లలకు విద్య కోసం ఉపయోగపడతాయని ఇప్పటికే స్కూలు కాలేజీలు స్టార్ట్ అయినాయని 2024 2025 సంవత్సరం యాజమాన్యం కార్మికుల పైన పెట్టిన ఉత్పత్తి లక్ష్యాన్ని పూర్తి చేసి మూడు నెలలు అవుతున్న సింగరేణి యాజమాన్యం ఇంకా లాభాలను ప్రకటించలేదు లాభాలను ఇంకా ఎప్పుడు వెల్లడిస్తారు కార్మికులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు ప్రతి ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి మార్చి వరకు సింగరేణి ఉత్పత్తి ఏడాదిగా పరిగణిస్తారు లాభాల టర్నవర్ను ఏప్రిల్ నుండి మార్చ్ వరకు లెక్కించి అందులో కొంత శాతాన్ని కార్మికుల ప్రకటిస్తూ ది ఈసారైనా తమకు రావలసిన వాటాను త్వరగా చెల్లించాలని ఇట్టి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియలో నిర్ణయం తీసుకొని వెంటనే యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వాలని ఇట్టి విషయంలో గుర్తింపు ప్రాతినిత్య కార్మిక సంఘాలు కార్మికుల పక్షాన చొరవ తీసుకొని లాభాల వాటను ప్రకటింపచేసి కార్మికుల పక్షాన నిలబడాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్,కాసర్ల ప్రసాద్ రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబుజయశంకర్, ఎండి సాజిత్‌తదితరులు పాల్గొన్నారు.




# గృహ దొంగతనం కేసును ఛేదించిన గార్లపోలీసులు

## -బంగారు, వెండి ఆభరణాలు, నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం,
## -ఇద్దరు నిందితుల అరెస్ట్, జ్యుడీషియల్ కస్టడిలోకి పంపించేందుకు చర్యలు

గార్ల, జూన్25 ప్రభాతవార్త:



గత మార్చి, మేనెల మద్యకాలంలో ఓఇంట్లో జరిగిన దొంగతనాన్ని ఎట్టకేలకు గార్లపోలీసులు ఛేదించి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని, దొంగిలించిన బంగారు, వెండి, నగదు, సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. బుధవారం స్థానిక రక్షకభటనిలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్, గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష,లతో డిఎస్పి తిరుపతిరావు పాల్గొని వివరాలను వెల్లడించారు. మండల కేంద్రంలోని కొలిమికొట్టం బజారులో నివసిస్తున్న బాదావత్ కేస్లీ ఇంట్లో గత మార్చి, మే నెల మద్య కాలంలో దొంగతనం జరిగి 2లక్షల 15వేలు నగదు, విలువైన బంగారు, వెండి ఆభరణాలు ఛోరికి గురైనాయని ధరఖాస్తులో పెర్కోంటు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాదితురాలు అందించి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సిసిఎస్ సిఐ హతిరాం ఆద్వర్యంలో సిసిఎస్ ఎస్సై తహెర్‌బాబా, గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష, సిసిఎస్ టీం హెడ్‌కానిస్టేబుల్ శంకర్, షేక్ అబ్బాస్, గార్లపోలీస్ స్టేషన్ పోలీస్‌సిబ్బంది ఆర్. తిరుమలరావు, ఆర్. సుధాకర్, భూక్య శ్రీను, శ్రీనివాస్, లతో అంతేకాకుండా గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ ప్రత్యేక చొరవతో దొంగతనం కేసును దర్యాప్తు చేసి ఛేదించి నిందితులను పట్టుకొని దొంగిలించిన సొమ్మును రికవరీ చేసినట్లు తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితులు మండల కేంద్రంలోని అదే కొలిమికొట్టం బజారుకు చెందిన మూడ్ నిఖిల్, బేతి అరవింద్‌గా గుర్తించినట్లు, నిందితులు గతంలో మైనర్ వయసుస్సలోను ఛోరికిపాల్పడి జువైనల్ హోమ్‌కు పంపబడ్డారని పెర్కొన్నారు. వీరు తమ జల్సాలు తీర్చుకొనుటకు డబ్బులు కోసం దొంగతనాలకు పాల్పడటం, ఈక్రమంలో ఇంటిపై పద్ధతిగా ఇంటి వాతావరణాన్ని, ఇంటి సభ్యులను, ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఇంట్లో వారు లేని సమయాల్లో చోరిచేశారని నిందితులు ఒప్పుకోవడం జరిగిందని అన్నారు. చోరిచేసిన వస్తువులను దాచిన ప్రదేశాలను చూపించిడం ద్వారా పోలీసులు స్వాదీనంచేసుకోవడం జరిగిందని, విచారణ నిమిత్తం తీసుకవస్తున్న క్రమంలో నిఖిల్ పోలీస్‌లను నెట్టివేసి పారిపోయినట్లు, తదుపరి వెతికి పట్టుకోగా పురుగుల మందు తాగి మీపేర్లు రాసి చనిపోతాని బెదిరించినందుకు, పోలీసుల విధులను ఆటంక పరిచినందుకు గాను నిఖిల్‌పై రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుల నుండి దొంగిలించిన వస్తువులు 3తులాల బంగారు చంద్రహారం, 2తులాల చేతి ఉంగరం, 2జతల చెవిదిద్దులు, బంగారు పుస్తెబిల్లలు, 3,600రూ.ల నగదు, 2సెల్‌ఫోన్లను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. దొంగిలించిన ముత్యపు ఉంగరాన్ని అమ్ముకొని తమ జల్సాలకు వాడుకున్నట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితులను జ్యుడీషియల్ కస్టడిలోకి పంపించేందుకు చర్యలు తీసుకోవడం, మరిన్నీ వివరాలను రాబట్టే దిశగా దర్యాప్తు కొనసాగుతుందని డిఎస్పి తిరుపతిరావు వెల్లడించారు. దొంగతనం కేసును చేదించడంలో ప్రత్యేకంగా సహకరించిన గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్‌ను, సిసిఎస్ సిఐ హతిరాం, ఎస్సై తాహెర్‌బాబా, గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష, సిసిఎస్‌టీం, గార్ల పోలీస్‌సిబ్బందిని డిఎస్పి తిరుపతిరావు ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

# వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి
## వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి
## డిఎంహెచ్‌ఓ డాక్టర్ రవి రాథోడ్

తొర్రూరు జూన్ 25 ప్రభాతవార్త



తొర్రూరు వంటి ప్రాంతాలలో అందుబాటులో ఉన్న కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కోరారు.తొర్రూరు పట్టణ కేంద్రంలోని నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ లైన్ క్రిటికల్ కేర్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను బుధవారం డిఎంహెచ్ఓ భూక్య రవి రాథోడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ తొర్రూరు డివిజన్ కేంద్రంలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, డివిజన్ చుట్టూ పరిసరాల ప్రాంత ప్రజలు సుధీర ప్రాంతాలకు వెళ్లకుండా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని షుగర్, బిపి, ఛాతి, గుండె నొప్పి, కామెర్లు, లివర్ సమస్యలు, టైఫాడ్, మలేరియా,పేలేరియా,విష జ్వరము,పిడ్స్, పక్షవాతం, తలనొప్పి, మెడ,నడుమ నొప్పి, నరాల వ్యాధులు,దగ్గ,దమ్ము, ఆయాసం, ఎలర్జీ, కీళ్ల, మోకాళ్ళ తదితర వ్యాధులకు సేవలు ప్రారంభించడం అభినందనీయమన్నారు .వైద్య సేవలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని హాస్పిటల్ నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ గుగులోత్ సురేష్ నాయక్,డాక్టర్ రాజేందర్ రెడ్డి,డాక్టర్ యాదగిరి రెడ్డి,డాక్టర్ కిరణ్ కుమార్,డాక్టర్ రాం నర్సయ్య,డాక్టర్ స్వరూప్ కుమార్, డాక్టర్ రాజు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి, పింగిలి ఉష,చెవిటి సధాకర్,పేరటి యాకూబ్ రెడ్డి,మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్, వై. శ్రీనివాస్,దీకొండ మధు,వెలుగు మహేశ్వరి,బాలకృష్ణ,బాణోత్ వీరన్న నాయక్,బుజ్జి కిషన్ నాయక్, రాజేష్ యాదవ్, అభిరాం నాయక్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 25.



బయ్యారం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం ఆకస్మిక తనిఖీలు చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక అయిన నామలపాడు పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ఇళ్ళ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.విడతల్లో 5 లక్షల రూపాయలను ప్రభుత్వం సహాయం అందుతుందని అన్నారు.త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని అధికారులకు సూచించారు. అనంతరం బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాదులకు సంబందించిన అన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఏజెన్సీ గ్రామాల్లో ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి ,డాక్టర్ విజయ్ కుమార్,హౌసింగ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా విస్తృతం గా మొక్కలు నాటాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**నగరం లో మొక్కలు నాటే ప్రాంతాలలో పరిశీలన**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వన మహోత్సవం కార్యక్రమం లో భాగం గా విస్తృతం గా మొక్కలు నాటాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లో భాగం గా మొక్కలు నాటే కొన్ని ప్రాంతాల్లో బుధవారం క్షేత్ర స్థాయి లో సందర్శించి సమర్థవంతం గా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతు శ్యాయంపేట ప్రాంతం లో గల టెంపుల్ ట్రీ విల్లాస్ వద్ద చేపట్టబోయే మీడియన్ స్ట్రెచ్, కే ఆర్ ఆర్ టౌన్ షిప్ లో ఓపెన్ ప్లాట్ లో పార్క్ అభివృద్ధి పనులు, మియా వాకి ప్లాంటేషన్, శాయంపేట ప్రభుత్వ పాఠశాల నుండి తెలంగాణ జంక్షన్ వరకు సుమారు (2 కిలో మీటర్ లు) స్ట్రెచ్ ఏర్పాటు విద్యుత్ నగర్ లో పార్క్ స్థలం (గ్రీన్ స్ట్రెచ్) ఆక్రమణ కు గురికాకుండా అక్కడ అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రశాంత్ నగర్ లో గల ఎస్ వి స్కూల్ ఆఫ్ బదిరుల పాఠశాల లో ఓపెన్ ప్లాంటేషన్ చేపట్టాలని పాఠశాల యాజమాన్యం కోరిక మేరకు పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రగతి నగర్ లోగల ఓపెన్ ప్లేస్ లో ప్లాంటేషన్ చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాధాకర్ హార్టికల్చర్ అధికారులు రమేష్ లక్ష్మారెడ్డి ఎ సి పి రజిత ఈ ఈ రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ సారంగం ఏ ఈ లు రాగి శ్రీకాంత్ మేనక సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు




## గీత కార్మికునికుటుంబాన్ని ఆదుకోండి

*భీమదేవరపల్లి జూన్ 25 ప్రభాతవార్త:*



గట్ల నర్సింగాపూర్ గ్రామంలో మరణించిన గీతా కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సంఘం కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ చెందిన కుక్కేస రాజు గత ఆరు నెలల క్రితం తాడిచెట్టు మీద నుండి కిందపడి తీవ్ర గాయాలై మరణించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో తాడిచెట్టు పైనుండి ప్రమాదవశాత్తు గీతా కార్మికులు నలుగురు మరణించగా 20 మంది గీతా కార్మికులకు వికలాంగుల అయ్యారని బాధితులు తమ సొంత ఖర్చులతో చికిత్స చేయించుకున్నారని ఎక్స్ గ్రేషియా రాకపోవడంతో బాధిత కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యారని వెంటనే బాధిత కుటుంబములకు నష్టపరిహారం ఇవ్వాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసగోని సంపత్ మృతి చెందిన గీత కార్మికులు భార్యా కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## విచ్చలవిడిగా ప్రభుత్వ నిషేధిత అంబర్,గుట్కా అమ్మకాలు

*నడికూడ, జూన్ 25,ప్రభాతవార్త :*

ప్రభుత్వ నిషేధిత అంబర్ గుట్కా అమ్మకాలు మండలంలోని గ్రామాలలో విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ఓ పక్క వీటి వినియోగం వలన జరిగే నష్టాలపై ప్రకటనలు వస్తున్నా వీటి వినియోగం తగ్గడం లేదు. గ్రామాలలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా వీటికి బానిసలవుతున్నారు. గ్రామాల్లో ఏ కిరాణా షాపులో చూసిన వీటి అమ్మకాలు ఉండడంతో గ్రామాల్లో వీటి వినియోగం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఎక్కువగా వ్యవసాయ కూలీలు వీటిని వినియోగిస్తుంటారు.గ్రామాల్లోఅంబర్, గుట్కా లాంటి మత్తు పదార్థాల అమ్మకాలు ప్రభుత్వం నిషేధించినప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతున్నాయని, అంబర్ గుట్కా లాంటివి గ్రామాలలో అమ్మకాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఈనెల 27న పివి పీవీ జయంతి ని పురస్కరించుకొని సిడి ఆవిష్కరణ

*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

ప్రపంచ ప్రాఖ్యాతి గాంచిన మాజీ ప్రధాని పీ వి నర్సింహా రావు జయంతిని పురస్కరించుకొని ఈ నెల 27 న హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ సీ డీ ఆవిష్కరణ ఉంటుందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పాములపర్తి రామారావు తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రామారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ నుంచి ప్రముఖ గాయకులు వస్తారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బాలసముద్రంలోని ప్రెస్క్లబ్ లో జరిగే ఈ సిడి ఆవిష్కరణ కార్యక్రమంలో సాహితీ ప్రియులు, కవులు కళాకారులు, సంగీత ప్రియులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా ఏ.ఐ.ఎస్.బి 75 వ వార్షికోత్సవం దినోత్సవం

*వరంగల్ బ్యూరో , ప్రభాత వార్త*



బుధవారం ఏ.ఐ.ఎస్.బి 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ వేణు రావు కాలనీ లోని ఏకశిల జూనియర్ కళాశాల వద్ద ఏ.ఐ.ఎస్.బి జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ పాల్గొని జండా ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఏ.ఐ.ఎస్.బి 1951 జూన్ 25 న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో ఏర్పడి సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధన కోసం గత 74 వ ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారానికి దేశ వ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగానికి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయి అని ఆయన ఆరోపించారు ప్రభుత్వ అసమర్థత విధానాల వల్ల పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని ఆరోపించారు , ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటాలకు మరింత బలంగా నిర్వహించడానికి విద్యార్థులు ఏ.ఐ.ఎస్.బి లో చేరాలని అయినా పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ రోహిత్, జిల్లా నాయకులు పెండ్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలిద్దాం

**సీఐ పులి రమేష్**

*ప్రభాత వార్త ఎల్కాతుర్తి*

మండల కేంద్రములో విద్యార్థులచే డ్రగ్స్ నిర్మూలించాలని వాటిపై అప్రమత్తంగా ఉండాలని.సీఐ పులి రమేష్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో, కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాల గూర్చి తెలిపి విద్యార్థులతో రోడ్డు పై ఊరేగింపు చేపట్టారు సిఐ పులి రమేష్ తో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్ ట్రైన్ ఎస్సై శ్రావణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విటల్, బుచ్చిలింగం .పోలీస్ సిబ్బంది విఖిల్,, తదితరులు ఉన్నారు.




## 26న ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ అబ్యూజ్ సమావేశం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 25 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయసేవా పథకం, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హన్మకొండ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26 (గురువారం) ఉదయం 10గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్హాల్ లో ఇంటర్నేషనల్ డే ఎగేనిస్ట్ డ్రగ్ అబ్యూజ్ నిర్వహిస్తునట్టు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి, విశిష్ట అతిథులుగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, హన్మకొండ చైర్మన్, ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ జడ్జ్ డాక్టర్ కే.పట్టాభి రామారావు, వరంగల్ కమీషనర్ ఆఫ్ పోలీస్ సన్ప్రీత్ సింగ్, కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ కే.అనిత రెడ్డి, హన్మకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి. సత్యనారాయణ, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం విచేస్తారని, ఈ కార్యక్రమ అధ్యక్షులు, విశ్వవిద్యాయ జాతీయ సేవాపథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, పరిశోధకులు, బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొనాలని ఆయన కోరారు.

## చండీయాగం చేసిన మంత్రి పొన్నం సతీమణి మంజుల

*భీమదేవరపల్లి జూన్ 25 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల చండీయాగం చేశారు. బుధవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ, తో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా కోసం లోక కళ్యాణం కోసం అమావాస్య రోజున వీరభద్రుడికి విశేష అభిషేకం అమ్మవారికి చండీయాగం మంత్రి పొన్నం ప్రభాకర్ సూచన మేరకు నిర్వహించడం జరిగిందని ఈవో కిషన్ రావు తెలిపారు. చండీయాగం వలన విశేష కార్యసిద్ధి సకల చరాచర జగత్తు సృష్టి స్థితికి లయకు మూల కారణమైన జగన్మాతను ఆరాధించడం అనాదిగా వస్తున్నదని, ఆదితత్వాన్ని నేత్ర మూర్తిగా భావించి ప్రకృతి ఉపాసనే లలిత పారాయణం చండీ పారాయణమును ఆధ్యాత్మికవేత్తలు నిర్వహించారు. చండీయాగం లో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలగిపోవునని అర్చకులు తెలిపారు. ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు పొన్నం సతీమణికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ బంధువులైన పెద్ది వెంకటనారాయణ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు శ్రీకాంత్ రమేష్ సందీప్ వినయ్ శివకుమార్ శరత్రేంద్ర శ్రావణ్ వీరభద్ర శర్మ విజయ్ శర్మ శశాంక్ భరద్వాజ్ సుమంత్ శివాచార్యులు అధిక సంఖ్యలోభక్తులు ఆలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారుపాల్గొన్నారు



# ఒగ్గుకళాకారుల డిమాండ్లు నెరవేర్చేందుకు కృషిచేస్తా

### - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ఒగ్గు కళ అంతరించి పోకుండా ప్రభుత్వం నుంచి వారు కోరిన డిమాండ్లను నెరవేర్చేందుకు కృషిచేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. కురుమ, ఒగ్గు, బీర్ల కళాకారుల సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు బండి వీరస్వామి ఆధ్వర్యంలో బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎన్ఎంఆర్ గార్డెన్‌లో ఒగ్గు కళా వికాసం-భవిష్యత్ ప్రణాళిక సదస్సు, ఒగ్గు కళ మహోత్సవం-2025సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముందుగా జనగామ జిల్లాకేంద్రంలోని సిదినదపేట రోడ్డులో



గల బీరప్ప గుడినుంచి ర్యాలీగా ఎన్ఎంఆర్ గార్డెన్‌కు చేరుకుని సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై మాట్లాడుతూ ఒగ్గు కళ అంతరించిపోకుండా చూస్తానని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వారు కోరిన డిమాండ్లను అన్నింటిని నెరవేర్చేవిధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. అనంతరం ఒగ్గు కళాకారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఒగ్గు కళాకారుల సంక్షేమంకోసం పనిచేయాలని, ఒగ్గు కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్స్ ఇవ్వాలని, అదేవిధంగా జిల్లాకేంద్రంలో సుక్కసత్తయ్య కళాక్షేత్రం నిర్మించాలని తెలుపుతూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి అందచేశారు. కార్యక్రమంలో కురుమసంఘం జిల్లా అధ్యక్షుడు కె.రాములు, జిల్లా కురుమసంఘం నాయకులు, ఒగ్గు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్‌లో జిల్లా ముందంజలో ఉండాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025లో జిల్లాను దేశంలో అగ్రగామిగా నిలపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ హాల్లో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీఎంఎస్, ఏపీవో అన్ని పంచాయితీ కార్యదర్శులకి ఎస్.ఎస్.జి-2025పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్



బాషా మాట్లాడుతూ ప్రతీగ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు.ఎక్కడ కూడా నీరునిల్వ ఉండకుండా సరైన పారిశుధ్య నిర్వహణకు ప్రతీగ్రామానికి 20చొప్పున ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. ఎస్.ఎస్.జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని, ప్రతి పౌరుని ద్వారా ఎస్ఎస్‌జి-2025 మొబైల్ యాప్‌ద్వారా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ ఇచ్చేలా కృషిచేసి జిల్లా ప్రతిష్ఠని నిలపాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షణ్‌కి సంబందించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి స్వరూప, డి.ఎల్.పి.ఓ వెంకటరెడ్డి, ఎస్‌బీఎం-డీసీ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి ఘనస్వాగతం

- స్వాగతం పలికిన మార్కెట్‌కమిటీ చైర్మన్

జనగామ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త : జనగామ జిల్లాలో యువజన కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌కు హాజరైన రాష్ట్రయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డిని జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కలిసి ఘనస్వాగతం పలికారు. అనంతరం యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్‌రెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ఖలీద్ హమీద్, కాంగ్రెస్ నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్రయూత్



కాంగ్రెస్ నాయకులతో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్రాంతి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, జనగామ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి నియోజకవర్గాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర సంతోష్‌రెడ్డి, విజయ్, రాజేష్‌నాయక్, జనగామ మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్, వివిధ మండలాల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బాస్, సుమన్, బాలరాజు, జిల్లా యూత్‌కాంగ్రెస్ నాయకులు, 13, 14వ వార్డు అధ్యక్షులు స్టాలిన్, అజమ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు, పవన్, అరవింద్, నాని, భాస్కర్, మల్లికార్జున, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నోట్‌బుక్‌లు పంపిణీ



నర్మెట, జూన్ 25 ప్రభాతవార్త : విద్యార్థులు ఇష్టంతో చదివి మంచిపేరు తెచ్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు అన్నారు. బొమ్మకూరు పాఠశాల ఉపాధ్యాయురాలు కే.కృష్ణవేణి తన సొంత ఖర్చులతో సమకూర్చిన గణిత నోటు బుక్కులను ఒకటి రెండవ తరగతి 14మంది విద్యార్థులకు బుధవారం పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు ఉన్నఊరికి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా నోట్‌బుక్స్ అందించిన ఉపాధ్యాయురాలును తోటి సిబ్బంది అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజకిరణ్, పంచాయతీ కార్యదర్శి సుజాత, అంగన్వాడీ టీచర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

నర్మెట, జూన్ 25 ప్రభాతవార్త :



మండలంలోని మచ్చుపాడుకు చెందిన మామిడాల రాజయ్య పాముకాటుకు గురై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కాగా, టిఆర్ఎస్ జిల్లా నాయకుడు పెద్దిరాజు రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం మృతుని కుటుంబాల సభ్యులను పరామర్శించి రూ.ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు తాజా మాజీ సర్పంచ్ రామిని శివరాజ్ గుప్తా, మామిడాల వెంకటయ్య, గొల్లపల్లి మురళి, భాస్కల రాజ్ కుమార్, గుండేటి రామచందర్, బైరగోని రాజు, అరిగెల శ్రీరాములు, మామిడాల వెంకట నరసయ్య, మామిడాల నవీన్, మామిడాల ప్రశాంత్, మామిడాల ఆదర్శ తదితరులు ఉన్నారు.

# జనగామ వార్త



## మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

రఘునాథపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :





యువకులు విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలతో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, దురలవాట్లకు దూరంగా ఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలని జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతీఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితంకోసం ధూమ పానం, మద్యపానం, మాదక ద్రవ్యాలు వాడడంవల్ల కలిగే నష్టాలను వివరిస్తూ మత్తుకు దూరంగా ఉండాలన్నారు. మత్తుపదార్థాలు విక్రయించినా, వాడిన వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. సమాజాన్ని రక్షించడంలో యువత ప్రతీఒక్కరూ భాగస్వాములై ముందుండాలని సూచించారు. ఎవరైనా గంజాయి మదకద్రవ్యాలు అమ్ముతున్నారని సమాచారం తెలిస్తే వెంటనే 112నెంబర్‌కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

## పాలకుర్తి పోలీస్‌స్టేషన్ సందర్శించిన సీపీ

పాలకుర్తి, జూన్ 25 ప్రభాతవార్త :



పాలకుర్తి పోలీస్‌స్టేషన్ ను వరంగల్ సిపి సన్ ప్రీత్‌సింగ్ బుధవారం సందర్శించి విశాలమైన స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించారు. సాధారణ, నేరాల రికార్డులను పరిశీలించారు. సమాజంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేర రహిత సమాజ స్థాపనలో ప్రతీఒక్కరి భాగస్వామ్యం కీలకమన్నారు. వారివెంట జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి, ఎస్ఐ దూలం పవన్‌కుమార్ ఉన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బచ్చన్నపేట, జూన్ 25 ప్రభాతవార్త :



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరును పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు. ఎస్ఐ హమీద్ తెలిపిన వివరాల ప్రకారం యాద్రాద్రి జిల్లా ధర్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేడబోయిన రాములుకు సంబంధించిన ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న క్రమంలో కొన్నె గ్రామంవద్ద పట్టుపడింది. సంబంధించిన ట్రాక్టర్ యాజమానిపై కేసునమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

## జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లకు ఇద్దరి ఎంపిక

రఘునాథపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :



అండర్-18 జాతీయ కబడ్డీ ఛాంపియన్ షిప్ 2025(బాలుర, బాలికల) పోటీలకు జనగామ జిల్లా నుండి ఇద్దరు ఎంపికైనట్లు జనగామ కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.కుమార్ గౌడ్, కార్యదర్శి గట్టయ్య, కోశాధికారి ఉప్పలయ్య తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరఖాండ్ రాష్ట్రంలోని హరిద్వార్‌లో జరుగు పోటీలకు జిల్లాలోని గే. సంతోష, జశ్వంత్ ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 28నుండి జులై 1తేదీ వరకు జరుగు పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు.

## ఇసుకట్రాక్టర్ పట్టివేత

రఘునాథపల్లి, జూన్ 25 ప్రభాతవార్త : ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో ఉన్న కమ్మరివాగు నుండి పతేషాపూర్ గ్రామానికి చెందిన ఉప్పోజు దామోదర్ అనే వ్యక్తి తన యొక్క ట్రాక్టర్‌తో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించుచుండగా ఏఎస్ఐ బత్తిని కట్టమల్లు, కానిస్టేబుల్ సాయికుమార్, సురేష్ పట్టుకొని పోలీస్‌స్టేషన్ కు తీసుకొని రాగా కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్‌యాదవ్ తెలిపారు. ఎవరైనా వ్యక్తులు ఇందిరమ్మ ఇండ్లపేరుతో అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేసినట్లయితే కేసునమోదు చేస్తామన్నారు.

# ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

నర్సంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)



ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిళిపర్తి సందీప్ అన్నారు. బుధవారం ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్న డీఈవో, ఇతర విద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యు, ఎంఎస్ఎఫ్ఐ ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యా సంస్థల ఆగడాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, విద్యాధికారులు విఫలమయ్యారని అన్నారు. విద్యాధికారులు, యజమాన్యాలు ఇచ్చే మామూళ్లకు అలవాటుపడి వాటిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా వారికి వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలని ఉన్న వాటిని అమలు చేయడంలో విద్యాధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ముకు, రవి, ఎంఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## రైతులకు బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలు వెంటనే ఇవ్వాలి

-బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ డిమాండ్

నర్సంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)



రైతులకు బాకీ ఉన్న రైతు భరోసా రూపాయలు వెంటనే ఇవ్వాలని బిఆర్ఎస్ నర్సంపేట రూరల్ మండల పార్టీ డిమాండ్ చేశారు. బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశం నర్సంపేటలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా ఎకరాకు రూ.15వేలు ఇస్తాం అని చెప్పి ఇవ్వకుండా రైతులకు ఎకరాకు రూ.19వేలు బాకీ ఉన్నదని అట్టి రూపాయలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహరాములు, క్లస్టర్ ఇన్చార్జిలు మోతె జైపాల్ రెడ్డి, మోతే పద్మ నాభా రెడ్డి, కోడారి రవి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, సంగెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య పరిరక్షణ కమిటి మహాధర్నాను విజయవంతం చేయాలి

నర్సంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)



విద్యా పరిరక్షణ కమిటి ఈ నెల 27న ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని డిటిఎఫ్ వ్యవస్థాపక సభ్యులు గుంటి రామచందర్ అన్నారు. బుధవారం మహాధర్నా కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎంఈవో కొర్ర సారయ్యచే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ కొమ్మాలు, జిల్లా కార్యదర్శి దార్ల రవీందర్, డిటిఎఫ్ సీనియర్ సభ్యులు బుచ్చి రాములు, వెంకటేశ్వర్లు, మర్ద వెంకటేశ్వర్లు, రమేష్, బిక్షపతి, శోభన్, కుమార్, గోపాల్‌రావు, బోగోజు వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు షేక్ సర్దార్, ప్రధాన కార్యదర్శి కొర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడి తెరవండి విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు

నర్సంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)



బడితెరవండి విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని మండలంలోని బోజ్యానాయక్‌తండా గ్రామస్తులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. బడిమూతపడి గత పది సంవత్సరాల పైన కావస్తుందని గతంలో ఎవరు కూడా పట్టించుకోలేదని పునప్రారంభం కాలేదు పక్క ఊర్లో మాదన్నపేట, బాంజిపేటలో వెళ్లి విద్యార్థులు చదువుకుంటూ చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వ అధికారులు, పాలకులు స్పందించి వెంటనే బడి పున:ప్రారంభించాలని వారు వేడుకుంటున్నారు. ఎన్.నాదం, ఉపాధ్యక్షులు అజ్మీర సూరయ్య, భూక్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు యువత బానిస అవ్వద్దు

ఖానాపురం, జూన్ 25, (ప్రభాతవార్త)



చెడు వ్యసనాలకు బానిసై యువత వారి బంగారు భవిష్యత్తును చేజేతులారా ఆగం చేసుకోవద్దని ఎస్ఐ రఘుపతి అన్నారు. మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్‌లో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనార్థాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. మోడల్ స్కూల్ సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది వీరస్వామి, రమేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల పరిశీలన

దుగ్గొండి, జూన్ 25, (ప్రభాతవార్త)



ఇందిరమ్మ గృహాలను వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ గణపతి అన్నారు. మండలంలోని రేకంపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ గృహాలను స్పాట్ ఆఫీసర్లు పరిశీలించారు. ముందుగా లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిల్లులు ఎలా వస్తున్నాయని వివరాలు అడిగారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణం చేపట్టాలన్నారు. ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ ప్రసన్నరాణి, హౌజింగ్ ఏఈ శ్రావణి, పంచాయతీ కర్యదర్శి అశోక్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, జూన్ 25, (ప్రభాతవార్త)



ఈ వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు మండల ప్రాథమిక కేంద్రాన్ని మల్లంపల్లి పల్లె దావఖానను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్, ఫార్మసిస్టు గదిని ఓపి రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. సిబ్బంది గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, భరత్‌కుమార్, స్టాఫ్‌నర్సు సబిత, జ్యోతి, హెచ్‌వి.సంధ్యారాణి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన మహిళకి జరిమాన

నెక్కొండ, జూన్ 25, (ప్రభాతవార్త)

నాటు సారా నియంత్రణలో భాగంగా నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృత తనిఖీలను నిర్వహించగా నెక్కొండ మండలం పత్తిపాక తండాకి చెందిన బానోతు జ్యోతి అనే మహిళా ఎక్సైజ్ అధికారులకు నాటుసారా రవాణా చేస్తూ పట్టుబడడం జరిగింది. ఆమె గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ ఉన్నందున బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నాటుసారా రవాణా చేస్తూ పట్టుబడినందున నెక్కొండ తహసీల్దార్ ఎదుట హాజరుపరుచగా, తహసీల్దార్ వేములు రాజ్‌కుమార్ ఆమెకు రూ.50వేల జరిమానా విధించగా ఆమె చలానా రూపంలో చెల్లించడం జరిగింది. ఇట్టి దాడులలో ఎస్ఐ శార్వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీసులో ఆధార్ సేవలు పున:ప్రారంభం

నర్సంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)



నర్సంపేట పోస్ట్ ఆఫీసులో ఆధార్ సేవలను పున:ప్రారంభించినట్లు నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సుచేందర్ తెలిపారు. ఈ సందర్భంగా సుచేందర్ మాట్లాడుతూ నర్సంపేట పోస్ట్ ఆఫీసులో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా ఆధార్ నమోదు ఉచితం మరియు ఆధార్‌లో డెమోగ్రాఫిక్ సవరణలకు 50 బయోమెట్రిక్ సవరణలు 15సం లోపు వారికి ఉచితం మరియు 16సం పైబడిన వారికి 100,ఆధార్ ప్రింట్ కొరకు 30 చార్జ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధార్‌కి సంబంధించిన ఇతర వివరాలకు నర్సంపేట పోస్ట్ ఆఫీసులో సంప్రదించగలరని తెలిపారు. నర్సంపేట పోస్ట్ మాస్టర్ సుధాకర్, పి.ఏ.రాజన్, ఎంటిఎస్ రాజు, పోస్టల్ సిబ్బంది, ప్రదీప్, సంపత్, షాబుద్దీన్, క్రిష్ణ, కిషోర్, నాగేందర్, తిరుపతి, రవి, అనూష పాల్గొన్నారు.

## శరణ్య ఫ్యాషన్స్‌ను ప్రారంభించిన పిసిసి సభ్యులు

నర్సంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)

నర్సంపేట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శరణ్య ఫ్యాషన్స్‌ను టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ బుధవారం ప్రారంభించారు. జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, ఇజ్జగిరి దిలీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# కేటీకే వన్ ఇంక్లైన్ సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే వన్ ఇంక్లైన్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. కేటీకే వన్ ఇంక్లైన్లో లో ఫిట్ సెక్రటరీ సదయ్య ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ లో మోటపలుకుల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మాన్‌రైడింగ్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని,కార్మికుల కాప్‌లైట్స్, ఎక్స్‌ప్లోడర్స్, ఫిల్టర్ బెడ్ రిపేర్, తాగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు.



బైక్ పార్కింగ్ విషయంలో అన్ని షెడ్స్‌లలో సిమెంట్ రేకులు తొలగించి ఐరన్ రేకులు ఏర్పాటు చేయాలన్నారు. 3సీమ్ లో ఖాళీ టబ్బులు సరిపడా పెంచాలని, అదేవిధంగా మెన్‌వే లో వర్షం వల్ల స్లాపు పగుళ్ల ఏర్పడి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని వెంటనే రిపేర్ చేయాలని తెలిపారు. కేటీకే ఓసి 2 నుండి కెటికె 1 ఇంక్లైన్ వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని, మెయిన్ గేట్ వద్ద రోడ్ చాలా గుంతల మయంగా ఉంద, దానిని తక్షణమే మరమ్మత్తు చేయాలని కోరారు.కార్మికులకు సంబంధించి అనేక సమస్యలపై మేనేజర్ కు మెమోరాండమ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరి సదయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజెపెల్లి సుధాకర్ రెడ్డి, జి. శ్రీనివాస్, షిఫ్ట్ ఇన్‌చార్జీలు నేతలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## డి ఈ ఓ కు వినతి పత్రం అందజేసిన తీన్మార్ మల్లన్న టీం

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారికి తీన్మార్ మల్లన్న టీం తరఫున జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వినతిపత్రం అందజేశారు. భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలపై కట్టడి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ ఉండాలని, యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఎంత ఫీజు తీసుకుంటున్నారో పాఠశాల ముందే బోర్డు ద్వారా ప్రకటించాలని, పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫాంలు, షూలు అమ్మకాన్ని ఆపాలని, వెంటిలేషన్ లేని గదులు, ఫైర్ సేఫ్టీలు లేని పాఠశాలలు, ఆట స్థలాలు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇచ్చిన అనుమతులను తిరిగి పరిశీలించి సర్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా విద్య హక్కు చట్టం 2009 అమలును బలోపేతం చేయాలని కోరారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలపై నియమిత తనిఖీలు జరిపి, క్వాలిఫైడ్ టీచర్లు, పరిసరాల పరిశుభ్రత, నిబంధనల అమలు లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై డీఈవో వెంటనే చర్యలు తీసుకోకపోతే, తీన్మార్ మల్లన్న టీం ప్రతి పాఠశాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉందని రవి పటేల్ హెచ్చరించారు.

## ఏబీవీపీ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా గుజ్జల ప్రేమ్ కుమార్

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆర్మూర్ లో జరిగిన ఏబీవీపీ తెలంగాణ ప్రాంత అభ్యాస వర్గ లో నూతనంగా భూపాలపల్లికి చెందిన గుజ్జల ప్రేమ్ కుమార్ ను జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు జాన్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేశారు. గుజ్జల ప్రేమ్ కుమార్ కార్యకర్త అని గతం లో విద్యారంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించి అనేక విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో అనేక కృషి చేశారని అన్నారు. రాబోయే రోజులలో విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ని సంస్థగతంగా పటిష్టం చేస్తూ విద్యారంగ సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశిస్తూ యొక్క బాధ్యతను గుజ్జల ప్రేమ్ కుమార్ కు నమ్మకంతో అప్పజెప్పామని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ గా ఎన్నికైన గుజ్జల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ యొక్క బాధ్యత నిచ్చినందుకు రాబోయే రోజులలో అనేక ఉద్యమాలు నిర్వహించి సంస్థాగతంగా జిల్లాలో ఏబీవీపీని బలోపేతం చేస్తూ విద్యార్థి పరిషత్ ను ముందుకు తీసుకెళ్తానని అన్నారు. నాకు సహకరించిన ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా జాన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సాయి, బంటీ విఘ్నేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

## మైన్స్ కమిటీలో మహిళా ఉద్యోగికి స్థానం

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఒకటవ గనిలో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి మైన్స్ కమిటీలో మహిళా ఉద్యోగి రంగనాయకుల ప్రియాంకకు స్థానం కల్పించినట్లు ఫిట్స్ సెక్రటరీ సోతుకు సమ్మయ్య తెలిపారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దినేని శేషారత్నం, బ్రాంచ్ ఉపాధ్యక్షురాలు సంపల్లి రాజ్యలక్ష్మి  ్ర చొరవతో భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బేతల్లి మధుకర్ రెడ్డి, కేటీకే ఒకటవ గని ఫిట్ సెక్రటరీ సమ్మయ్యకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైన్స్ కమిటీ మెంబర్గా ఎన్నికైన రంగనాయకుల ప్రియాంక వెల్లడించారు.

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు

*చిట్యాల (మొగుళ్లపల్లి) :*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను కాకుండా ఇతర హామీలను అమలుపరుస్తూ ప్రజా ప్రభుత్వం నేడు ప్రజాదరణను పొందుతుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు అన్నారు. ఈ మేరకు ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు గత ఏడాది రూ 2 లక్షల రుణమాఫీని చేసిందని స్పష్టం చేశారు. రైతాంగానికి వర్షాకాలం పెట్టుబడి సహాయం కింద ప్రతి రైతుకు రైతు భరోసాను ఎకౌంట్లో జమ చేసి నిరూపించుకుందని చెప్పారు. రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి, క్వింటాల్ కు రూ 5 వందల చొప్పున బోనస్ అందించి రైతుల హృదయాలలో ప్రభుత్వం పని చేస్తుందని పునరుద్ఘాటించారు. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందించి ప్రజాదరణ ను పొందుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ ఆయాములో అమలు చేయని ఆరు గ్యారెంటీ పథకాలను అమలుపరిచి చరిత్ర తిరగరాసిందని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలను ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. అలాంటి పార్టీలకు భవిష్యత్తులో ఓటర్లు తగిన గుణపాఠం చెప్పనున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి, పార్టీ పురోగతికి ప్రజలు బాటలు వేయాలని ఆయన కోరారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*



అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని దొంగల రాజేందర్ అన్నారు. భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో మొక్కల పంపిణీ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు బూర పద్మ ఆధ్వర్యంలో కన్వీనర్ ఊరటి మునెందర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి బిజెపి జిల్లా నాయకులు దొంగల రాజేందర్ వేశాల సత్యవతి హాజరై ప్రజలందరికీ వంద మొక్కలు ఉచితంగా పంపిణీ చేసి ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని అన్నారు. నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలనలో భాగంగా దేశమంతా అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భారతీయ జనతా పార్టీ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నది. అందులో భాగంగా ఈరోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో మొక్కలు పంపిణీ చేసి నాటించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు బూర రమేశ్, హైమావతి, శ్రీదేవి, దూలం మొండయ్య , సుమలత, శంకర్, ఆవుల సంతోష్, నాంపల్లి కుమార్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేటీకే వన్ ఇంక్లైన్ సమస్యలను పరిష్కరించాలి

*భూపాలపల్లి, జూన్ 25, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే వన్ ఇంక్లైన్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ డిమాండ్ చేశారు. కేటీకే వన్ ఇంక్లైన్లో లో ఫిట్ సెక్రటరీ సదయ్య ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్ లో మోటపలుకుల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మాన్‌రైడింగ్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని,కార్మికుల కాప్‌లైట్స్, ఎక్స్‌ప్లోడర్స్, ఫిల్టర్ బెడ్ రిపేర్, తాగునీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. బైక్ పార్కింగ్ విషయంలో అన్ని షెడ్స్‌లలో సిమెంట్ రేకులు తొలగించి ఐరన్ రేకులు ఏర్పాటు చేయాలన్నారు. 3సీమ్ లో ఖాళీ టబ్బులు సరిపడా పెంచాలని, అదేవిధంగా మెన్‌వే లో వర్షం వల్ల స్లాపు పగుళ్ల ఏర్పడి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని వెంటనే రిపేర్ చేయాలని తెలిపారు. కేటీకే ఓసి 2 నుండి కెటికె 1 ఇంక్లైన్ వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని, మెయిన్ గేట్ వద్ద రోడ్ చాలా గుంతల మయంగా ఉంద, దానిని తక్షణమే మరమ్మత్తు చేయాలని కోరారు.కార్మికులకు సంబంధించి అనేక సమస్యలపై మేనేజర్ కు మెమోరాండమ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరి సదయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజెపెల్లి సుధాకర్ రెడ్డి, జి. శ్రీనివాస్, షిఫ్ట్ ఇన్‌చార్జీలు నేతలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్ మారిన పడొద్దు

### ఎస్సై 2 ఈశ్వరయ్య

*చిట్యాల, జూన్ 25 ప్రభాతవార్త;*



విద్యార్థులు డ్రగ్స్ మోజులో పడి జీవితాలను విచ్ఛిన్నం చేసుకోవద్దని ఎస్సై 2 ఈశ్వరయ్య తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ రమేష్ అధ్యక్షతన డ్రగ్స్ పై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై 2 ఈశ్వరయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వాడిన, విక్రయించిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని హి తవు పలికారు. డ్రగ్స్ బారిన పడి జీవితాలను విచ్ఛిన్నం చేసుకోరాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రమోళి, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, రంజిత్, క్రాంతి కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహేందర్ రెడ్డి

### చాకలి రాఘవులు కుటుంబానికి పరామర్శ

### అరకింట బియ్యం అందజేత

మరిపెడ, జూన్ 25 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ ఓడీ సి ఎం ఎస్ ఛైర్మన్ కుడితి. మహేందర్ రెడ్డి మరోసారి తన మానవత్వం చాటు కుని తనకు సుపరిచితుడైన మృతిని కుటుంబానికి అండగా నిలిచారు. మున్సిపల్ కేంద్రంలో 13వ వార్డుకు చెందిన అక్కినపల్లి రాఘవులు (చాకలి రాఘవులు) గత రెండు రోజులు క్రితం అనారోగ్యానికి గురై మృతి చెందగా! ఆయన మృతి పై మహేందర్ రెడ్డి బుధవారం తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. రాఘవులు చిత్రపటం వద్ద పులమాల వేసి నివాలు లు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా అర క్వింటా బియ్యం వితరణ చేశారు. బాధిత కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా నిలుస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఆయన వెంట రజక సంఘం జిల్లా నాయకులు మాచర్ల. భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొండి బకాయిల కిరాయిలు తక్షణమే వసూలు చేయాలి

### సిపిఐ మరి పెడ మండల

### కార్యదర్శి మారగాని బాలకృష్ణ

మరిపెడ జూన్ 25 ప్రభాతవార్త:



మరిపెడ మండల పరిషత్ పరిధిలో ని షాపింగ్ కాంప్లెక్స్ ల 20 షాపులు యజమానులు నెలలు తరబడి కిరాయి లను ప్రభు త్వానికి చెల్లించ కుండా భారీ మొత్తంలో నెలలు తరబడి బకాయిలు పెట్టారనీ, దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారనీ, అటువంటి షాపులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని. బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీవో విజయకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! షాపు యజమానులు కిరాయి చెల్లించని ఎడల అటువంటి షాపులను తక్షణమే ఖాళీ చేయించి, ఆ షాపులను మరొక యజమానులకు కేటాయించాలని కోరారు. ప్రతినెల కిరాయిలు వచ్చే విధంగా చూడాలని, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. 2024!! 2025 ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్క షాపుయజమాని సుమారుగా ఐదు ఆరు నెలల కిరాయిలను మొండి బకాయలుగా పెట్టారన్నారు. దీనివల్ల అభివృద్ధి సంక్షేమ పథకాలకి, ప్రభుత్వ ఆదాయ వనరులనుకోల్పోతున్నమన్నారు. తక్షణమే అన్ని షాపుల మొండి బకాయలు లేకుండా వసూలు చేయాలని, సుమారుగా 20 లక్షల వరకు మొండిబకాయలు ఉన్నాయన్నారు. ఈ కిరాయిలను ఎంపీడీవో అకౌంట్ కి వెంటనే జమ చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండి. అబ్దుల్ రషీద్ పట్టణ కార్యదర్శి మల్లెపాక. యాకన్న ,సత్తయ్య, వీరన్న ,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసును ఛేదించిన పోలీస్‌సిబ్బందిని అభినందించిన డిఎస్పి

గార్ల, జూన్25 ప్రభాతవార్త:

గార్ల మండల కేంద్రంలో గత మార్చి, మే నెలల మధ్య కాలంలో జరిగిన గృహదొంగతనం కేసును కొద్దిరోజులలోనే చేదించి నిందితులను అరెస్ట్‌చేసి, సొమ్మును రికవరి చేసినందుకు డిఎస్పి తిరుపతిరావు పోలీస్‌సిబ్బందిని అభినందించారు. బుధవారం గార్లపోలీస్‌స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించి చేదించిన దొంగతనం కేసు, నిందితుల వివరాలను వెల్లడించారు. అనంతరం దొంగతనం కేసు ధర్యాప్తులో ప్రత్యేక చొరవచూపిన గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్, సిసిఎస్ సిఐ హతిరాం, సిసిఎస్ ఎస్సై తాహెర్‌బాబా, గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష, సిసిఎస్ టీం హెడ్‌కానిస్టేబుల్ శంకర్, షేక్ అబ్బాస్, గార్ల పోలీస్ సిబ్బంది ఆర్. తిరుమలరావు, ఆర్. సుధాకర్, భూక్య శ్రీను, శ్రీనివాస్, లను ప్రత్యేక అభినందించారు. అనంతరం రక్షకభటనిలయంలో డిఎస్పి తిరుపతిరావు తన చేతుల మీదుగా గార్ల ఎస్సై షేక్ రియాజ్‌పాష, పోలీస్ సిబ్బంది ఆర్. తిరుమలరావు, ఆర్. సుధాకర్, భూక్య శ్రీను, శ్రీనివాస్,లకు రివార్డులను అందజేశారు.

## అమీన్ సాబ్ మరణం బిల్డింగ్ కార్మికులకు తీరం లోటు

### సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్

### మండల అధ్యక్షులు కొండ. ఉప్పలయ్య

మరిపెడ జూన్ 25 ప్రభాతవార్త:



బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ బురహాన్ పురం గ్రామ నాయకులు అమీన్ సాబ్ మరణం మా బిల్డింగ్ వర్కర్లకు తీరం లోటని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ.ఉప్పలయ్య అన్నారు. బుధవారం మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో అమీన్ సాబ్ కు మండల బృందం నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! అమీన్ సాబ్ కార్మికుల పట్ల ఎంతో ఆప్యాయతగా ఉండి కార్మికుల కష్టసుఖాలు పాల్పంచుకునేవాడన్నారు. ఈ గ్రామంలో చాలామంది సుతారి మేస్త్రీలని తయారు చేసిన ఘనత అమరజీవి అమీన్ సాబ్ కు దక్కిందని వారన్నారు. మండలంలో జరుగుతున్న కార్మిక వర్గ పోరాటాలకు తను ముందు నడుస్తూ కార్మికులందరినీ ఏకం చేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటం చేస్తూ కార్మికుల్ని ఐక్య చేయటంలో అమిన్ షాపు పెద్దన్న పాత్ర పోషించాడని వారన్నారు. ఈ మధ్యలోనే తనకు ఆరోగ్యం బాగాలేక గత కొన్ని రోజుల నుంచి ఇబ్బంది పడుతూ చనిపోవడం జరిగిందని వారన్నారు. వారికి ఆత్మ శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి వారికి ప్రగాఢ సానుభూతి ఘన నివాళులు మరిపెడ మండల కమిటీ నుంచి అందిస్తున్నామని వారు ఆవేదనపడ్డారు. గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని కూడా అందించారు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల నాయకులు సురబోయిన. బిక్షం, జనక. సైదులు, గ్రామ అధ్యక్షులు పోసాని. శ్రీనివాసు ,గుగ్గిళ్ళ. పరిశ్రమ, గుగ్గిళ్ళ. గణేష్, సోమరపు, రాంబాబు, సోమరపు. సైదులు, ఏ. సోమయ్య బి. నాగరాజు, జి. వెంకన్న ,ఉప్పలయ్య, మచ్చ.నరేష్ పాల్గొన్నారు.

## సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలి

మరిపెడ జూన్ 25 ప్రభాతవార్త:

ప్రిన్సిపల్ దయాకర్ అధికారులు పదవిలో ఉన్నా !లేకపోయినా! ప్రజలకు సేవ చేసే గుణాన్ని కలిగి ఉండాలని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల లో ల్యాబ్ అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ఇస్లావత్. దశరథ్, పద్మ, పదవీ విరమణ సందర్భంగా వారి దంపతులకు ఘనంగా శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ! ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. పదవిలో ఉన్నప్పుడు ప్రజలతో మమేకమై, విద్యార్థిని, విద్యార్థులతో స్నేహంగా మెలిగాడని కొనియాడారు. దశరథం పాఠశాలకు చేసిన సేవలను ఎన్నటికీ మర్చిపోలేమన్నారు. వారి దంపతులు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో వంద సంవత్సరాలు జీవించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసరావు పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.






## రామచంద్రాపురంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

### పలువురి పై కేసు నమోదు ఎస్సై తిరుపతి

బయ్యారం, ప్రభాత వార్త, జూన్ 25.



మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశానుసారంగా డిఎస్పి తిరుపతి రావు ,సిఐ రవికుమార్ సూచనల మేరకు బుధవారం ఉదయం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎస్సై తిరుపతి ఆద్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.చట్ట విరుద్ధంగా 7000



రూపాయలు విలువ గల మద్యం,5000 రూపాయల విలువ గల గుట్కా పాకెట్స్,10 లీటర్లు గుడుంబా,500 లీటర్లు బెల్లం పానకం పట్టుకొని నలుగురి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తేలిపారు. సరైన పత్రాలు లేని 20 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని,ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్స్, గురించి గ్రామస్థులకు అవగాహనా కల్పించి ప్రభుత్వ నిషేధిత గుడుంబా, గంజాయి,గుట్కా, నల్లబెల్లం,గుడుంబా తయారి పై దూరంగా ఉండాలని స్థానికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఆర్ఎస్ఐ పుల్లారావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుడిపై చర్యలు చేపట్టాలి

గార్ల, జూన్25 ప్రభాతవార్త:

ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సమయపాలన పాటించకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుడిపై శాఖపరమైన చర్యలు చేపట్టాలని డిఎస్ఎఫ్ఐ మండల కమిటి డిమాండ్ చేసింది. డిఎస్ఎఫ్ఐ నాయకులు మాళోత్ శాంతికుమార్, కేళోత్ సాయికుమార్ ఆద్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద దర్నా కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. స్థానిక పల్లెదవఖానాలో వైద్యాధికారి రోగులకు అందుబాటులో ఉండక నిత్యం సుదూర ప్రాంతం నుండి రాకపోకలు సాగిస్తు విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. స్థానికంగా ఉండక సుదూర ప్రాంతం నుండి రాకపోకలు సాగిస్తు సమయపాలన పాటించక పోవడమే కాక మొక్కుబడిగా విధులు నిర్వర్తిస్తు, జిల్లా కార్యాలయం సమావేశం, జిల్లా అధికారిని కలవాలని ఉన్నత అధికారుల సాకుచూపిస్తు తరుచు ఆసుపత్రిని విడిచి వెళ్ళడం, దీంతో రోగులకు వైద్యం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉంటు రోగులకు అందుబాటులో ఉంటు నాణ్యమైన వైద్యం అందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాష్, తేజిత్, చంటి, యుగేందర్, తరుణ్, వెంకన్న, శ్రీకాంత్, తదితరులున్నారు.



# పేద బిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలి




*తొర్రూరు జూన్ 25 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద బిడ్డల విద్యాభివృద్ధికి పాటుపడాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సీ రెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 10 వే పలకలు పంపిణీ చేసిన అనంతరం వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఝూన్సీ రెడ్డి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రభుత్వ బడుల బాగు కోసం వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పేద బిడ్డలను ఉన్నతులుగా మార్చేందుకు వందేమాతరం చేస్తున్న ప్రయత్నం



ప్రశంసనీయమన్నారు. ఫౌండేషన్ చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బిడ్డల అభివృద్ధికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. విద్యారంగంపై ప్రభుత్వానికి ప్రత్యేక విజన్ ఉందన్నారు. విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతున్న వందేమాతరం ఫౌండేషన్ కు హెచ్ఆర్ జెఆర్ ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.1 లక్ష తక్షణ విరాళం, తొర్రూరు మాజీ సర్పంచ్, నాన్న పెద్దనాన్న పౌండేషన్ ఛైర్మన్ ధరావత్ రాజేష్ నాయక్ రూ.20 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సర్వేశ్వరరావు, పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, ధరావత్ రాజేష్ నాయక్, పేరటి యాకూబ్ రెడ్డి, పింగిలి ఉష, మంగళపల్లి రామచంద్రయ్య, జిరుగ సురేందర్ రెడ్డి, చెవిటి సధాకర్, కందాడి అచ్చిరెడ్డి, జలకం శ్రీనివాస్, బాలకృష్ణ, నర్కూటి గజానంద్, దీకొండ మధు, యనమల్ల శ్రీనివాస్, వెలుగు మహేశ్వరి, రాజేష్ యాదవ్, అభిరామ్, మహేష్ యాదవ్, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

*నరసింహుల పేట... జూన్ 25 ప్రభాత వార్త.*



పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నర్సింహులపేట మండలం కొమ్మలవంచ శివారు దుబ్బ తండకు చెందిన జాటోత్ రమేష్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందడం ఎంతో సంతోషంగా ఉందని ఆయనే అన్నారు.

## ఎన్ఎస్‌పీసీ-2025 పోస్టర్ ఆవిష్కరణ

**-పర్యావరణ క్విజ్ పోటీకి నమోదు ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త :*



విద్యార్థు లలో పర్యావరణ నైపుణ్యాలు, జీవనశై లిని పెంపొందించా లని, మొక్కలు నాటటం, నీటి సంరక్షణ, వ్యర్థాలను వేరుచేసే అలవాట్లను విద్యార్థు లకు అలవరచా ల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. నేషనల్ గ్రీన్ కోర్ తయారుచేసిన నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ పోటీ (ఎన్ఎస్‌పీసీ) 2025 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనాలన్నారు. "హరిట్-ది వే ఆఫ్ లైఫ్" అనే థీమ్‌పై దేశవ్యాప్తంగా ఎన్ఎస్‌పీసీ పోటీని పర్యావరణ సంరక్షణ (పీఎస్‌జి) నిర్వహిస్తోందని, ఈ పోటీకి జూలై 1నుండి ఆగస్టు 21 వరకు రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పోటీలు కేంద్రవిద్యా, పర్యావరణ మంత్రిత్వశాఖల సహకారంతో నిర్వహిస్తున్నారని, ఫలితాలు ఆగస్టు 30న ప్రకటిస్తారన్నారు. 1వ తరగతి నుండి పరిశోధన విద్యార్థులవరకు ఐదు విభాగాలలో పోటీ నిర్వహిస్తారని, ఎకో మిత్రమ్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలని, హిందీ, ఇంగ్లీష్, మరిన్ని భాషలలో క్విజ్ ఉంటుందని, రిజిస్ట్రేషన్ ఫీజు లేదన్నారు. మొక్క నాటుతున్న, నీరుసేవ్ చేస్తున్న లేదా వ్యర్థాలను వేరు చేస్తున్న సెల్ఫీ అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. పోటీ ఐదు విభాగాల్లో నిర్వహిస్తారని, 1వ తరగతి నుండి 5వ తరగతి, 6వ తరగతి నుండి 8వ తరగతి, 9వ తరగతి నుండి 12వ తరగతి, డిగ్రీ, పీజీ, పరిశోధన విద్యార్థులు ఇంతే కాక ఇతరులు / సామాన్య పౌరులు కూడా పాల్గొనవచ్చున్నారు. పోటీలోపాల్గొన్న ప్రతీ విద్యార్థికి వెంటనే సర్టిఫికెట్ లభిస్తుందని, విద్యా సంస్థలకూ ప్రత్యేక గుర్తింపుఇస్తారన్నారు. ఈ పోస్టర్ విడుదలలో ఎన్‌జీసీ కోఆర్డినేటర్ అండ్ జీసీడీవో గౌసియా బేగం, ఏఎంఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## శవయాత్రలో నాయకుల నివాళ్ళు

*నెల్లికుదురు, జూన్ 25, ప్రభాతవార్త*



మండలంలోని నైనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెరుమాండ్ల నర్సయ్య సతీమణి పెరుమాం డ్ల అమృతమ్మ ఆకాల మృతి చెందారు. బుధవారం అమృతమ్మ భాతికాయానానికి మానుకోట బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, చిర్ర శ్రీను, పెరుమాండ్ల ఉపేందర్, అజయ్, జగన్, నవీన్‌పూలమాలలు వేసి నివాళ్ళర్పించి, శవయాత్రలో పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో రాజునాయక్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 25 ప్రభాతవార్త :*



కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగానికి చెందిన పరిశోధకులు గుగులోత్ రాజునాయక్‌కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ రాజునాయక్ "ఇంపాక్ట్ అఫ్ కమర్షియలైజేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ఇన్ తెలంగాణ ఏ స్టడీ ఇన్" అనే అంశంపై కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎ.వినాయక్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు. డాక్టర్ రాజునాయక్‌కు అర్థశాస్త్ర విభాగం ప్రొఫెసర్, సురేష్‌లాల్, డా.రమేష్, పరిశోధకులు, విద్యార్థి సంఘాల నాయకులు బోధన బోధనేతర సిబ్బంది అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

## సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సత్య శివప్రసాద్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 25 ప్రభాతవార్త :*



కాకతీయ యూనివర్సిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సత్య శివప్రసాద్‌కు డాక్టరేట్‌ను యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ ప్రకటించారు. డాక్టర్ సత్య శివప్రసాద్ "స్ట్రెంగ్త్ క్యారెక్టారిస్టిక్ ఆఫ్ జిజిబిఎస్ అండ్ ఫ్లైయాష్ బేస్డ్ జియోపాలిమర్ కాంక్రీట్ యూజింగ్ ఓవర్ బర్న్ట్ బ్రిక్స్ యాస్ కోర్స్ అగ్రిగేట్ " అనే సిద్ధాంత గ్రంథాన్ని కిట్స్ కళాశాల అధ్యాపకులు ఆచార్య యం.ఆండాళ్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన డాక్టర్ సత్య శివప్రసాద్ ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయంలోని కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ సత్యశివ ప్రసాద్ అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలు సమర్పించారు. డాక్టర్ సత్యశివ ప్రసాద్‌కు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## రాజనీతి శాస్త్ర విభాగంలో పరశురాంకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 25 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం రాజనీతిశాస్త్ర విభాగం పరిశోధకలు బీనవేని పరుశురాంకు డాక్టరేట్ ప్రకటించినట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ తెలిపారు. డాక్టర్ పరుశురాం "ఎలైట్ పర్స్పెక్టివ్స్ అండ్ లోకల్ గవర్నమెంట్ ఇన్స్టిట్యూషన్స్ ఏస్టడీ ఇన్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్ " అనే అంశంపై విశ్రాంత అధ్యాపకులు ఆచార్య దినేష్ కుమార్ పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేశారు. కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట గ్రామానికి చెందిన డాక్టర్ పరిశురాంకు విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకట్, బోర్డ్ఆఫ్ స్టడీ ఛైర్‌పర్సన్ డాక్టర్ కృష్ణయ్య, శంకర్ పరిశోధక విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## రసీదులు లేకుండా ఎరువులు విత్తనాలు విక్రయిస్తే చర్యలు

**మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్**

*నరసింహుల పేట.. జూన్ 25 ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధనల మేరకు వానకాలం సీజన్లో రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని ఎవరైనా నకిలీ విత్తనాలు పురుగుమందులు ఎలాంటి రసీదులు లేకుండా ఎరువులు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రభుత్వం నిషేధించిన పురుగుమందును విక్రయించిన రైతులకు కల్తీ పురుగుల మందులు అధిక ధరలు ఎలాంటి రసీదులు లేకుండా విక్రయిస్తే సంబంధిత వారిపై చట్టని చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య

**మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు**

*నరసింహుల పేట.. జూన్ 25 ప్రభాతవార్త..*



ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యతమైన విద్య అందించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ప్రభుత్వ ఆదేశాలు మేరకు గత పాఠశాల ప్రారంభంలో మన ఊరి మనబడి ప్రభుత్వ పాఠశాల బలపేతం కోసం మండలంలోని ఉపాధ్యాయ బృందం వారి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాముఖ్యత ప్రభుత్వం కల్పించే వసతులపై ఇంటింటా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించేందుకు కృషిచేసినమని ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి ఉత్తీర్ణతమైన ఉపాధ్య బృందం చే బోధన విద్యార్థులకు కావలసిన అన్ని వసతులను కల్పించడం జరిగిందని ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అందించి జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు విద్యార్థులు ఉపయోగించుకోవాలని మండలంలో ప్రభుత్వ పాఠశాల బలపేతం కోసం ప్రతిరోజు పాఠశాలను పరిశీలించడంతోపాటు ఎవరైనా ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా నిరక్ష ్యంల వహిస్తే వారిపై చర్యలు తీసుకున్నందుకు కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# వామ్మో...ఇదేం రద్దీ..!

## ఖాతాదారులతో కిక్కిరిస్తున్న బ్యాంకు

## సెక్యురిటీగార్డు లేక ఇబ్బందులుసిబ్బందిపై పనిభారం

*గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త*

గూడూరు ఏజెన్సీ ప్రాంతానికి ఏకైక జాతీయబ్యాంకుగా ఉన్న యూనియన్ బ్యాంకు ఇటీవలి కొద్ది రోజులుగా ఖాతాదారులతో కిటకిటలాడిపోతున్నది. తమ పనుల కోసం బ్యాంకుకు వచ్చే వారంతా రద్దీ కారణంగా క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఉంటున్నది. దీంతో ప్రతి ఖాతాదారుడు తమ పని కోసం గంటల కొద్ది వేచి ఉండాల్సి వస్తున్నది. వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో పంట రుణాలు తీసుకునే రైతులు బ్యాంకుకు క్యూ కడుతున్న క్రమంలో తాజాగా ప్రభుత్వం రైతు భరోసా కూడా విడుదల చేయడంతో రైతుల రద్దీ మరింత పెరిగింది. నిత్యం నగదు లావాదేవీలు కొనసాగించే సాధారణ ఖాతాదారులతో పాటు రైతులు, పొదుపు సంఘాల మహిళలు, ఉపాధి కూలీలు, ఉద్యోగులు, గోల్డ్ లోన్స్ తీసుకునేవారు బ్యాంకు పనుల కోసం వస్తుండడంతో రాత్రి 9 గంటల వరకు కూడా బ్యాంకు సిబ్బందికి పని తప్పడం లేదు. ఉదయం వేళ బ్యాంకు తెరిచే సమయానికే ఖాతాదారులు పెద్ద సంఖ్యలో బ్యాంకు ముందు గుమికూడి ఉంటున్నారు. ఇదే రద్దీ సాయంత్రం వరకు కూడా కొనసాగుతున్న పరిస్థితి ప్రతినిత్యం కనిపిస్తున్నది.తమ నగదు లావాదేవీల కొరకు కొంతమంది ఖాతాదారులు ఫోన్‌పే, గూగుల్‌పే, పెటిఎం లాంటివి ఉపయోగిస్తుండగా మరి కొంతమంది ఎటిఎం ద్వారా, ఆన్‌లైన్ పేమెంట్ కౌంటర్ల ద్వారా తమ పనులు చేసుకుంటున్నప్పటికీ బ్యాంకుకు వచ్చే ఖాతాదారుల సంఖ్య మాత్రం తగ్గడంలేదు. కొంతమంది నిరక్షరాస్యులైన ఖాతాదారులు తమకు తెలిసిన వారిని బ్యాంకుకు వెంట పెట్టుకొని వస్తుండడంతో కూడా రద్దీ సమస్య తలెత్తుతున్నట్లు తెలుస్తున్నది.

### సెక్యూరిటీ గార్డు లేని పరిస్థితి....

ఆంధ్రాబ్యాంకు నుండి యూనియన్‌బ్యాంకుగా మారిన తర్వాత ఈ



బ్యాంకు శాఖలో సెక్యూరిటీగార్డు కనిపించడంలేదు. ఖాతాదారుల రద్దీ ధృష్ట్యా వారిని నియంత్రించి క్యూలైన్‌లో పెట్టేవారు లేకపోవడంతో తోపులాటలు, వాగ్వివాదాలు కూడా చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తున్నది. ఇక బ్యాంకుకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ఎటిఎం కూడా సెక్యూరిటీ లేని కారణంగా బ్యాంకు పనివేళల్లో మాత్రమే తెరిచి ఉంచుతున్నారు. దీంతో అత్యవసర సమయంలో బ్యాంకు ఖాతాదారులు కొంత ఇబ్బంది పడుతున్నట్లు చెపుతున్నారు. పంట రుణాలు, గోల్డ్‌లోన్స్, పొదుపుసంఘాల అప్పుల కొరకు డాక్యుమెంటేషన్ చేసే క్రమంలో కూడా బ్యాంకులో అధికారులు కొంత ఇబ్బంది పడుతున్నారు.

### రద్దీని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం: మేనేజర్ రవి

ఇటీవల తమ బ్యాంకుశాఖలో పెరుగుతున్న ఖాతాదారుల రద్దీని తగ్గించే దిశగా ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నట్లు బ్రాంచిమేనేజర్ రవి తెలిపారు. ఎక్కువ శాతం బిసి పాయింట్స్ ద్వారా లావాదేవీలు జరిగే విధంగా చూస్తున్నామన్నారు. పంట రుణాలు, రైతు భరోసా, ఉపాధి వేతనాలు తీసుకునే వారంతా కేవలం ఆ సమయంలో మాత్రమే తమ ఖాతాలను ఉపయోగిస్తున్నారని, మరుసటి సంవత్సరం డబ్బు జమయ్యేవరకు ఖాతాలు రన్నింగ్‌లో ఉండని కారణంగా నిబంధనల ప్రకారం కెవైసీ చేయాల్సి వస్తున్నందున ప్రతి ఖాతాదారుడు బ్యాంకుకు రాక తప్పడం లేదన్నారు. రద్దీ నియంత్రణకు ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు తమకు సూచనలిస్తున్నట్లు తెలిపారు. యూనియన్ బ్యాంకు శాఖల్లో సెక్యూరిటీగార్డు సిస్టం లేదని తెలిపారు. వర్క్‌లోడ్ ధృష్ట్యా మరో ఫీల్డ్ అధికారిని నియమించే అవకాశం ఉందని అన్నారు. రద్దీ ఉన్నప్పటికీ ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేసి పెడుతున్నామని, ఖాతాదారులు కూడా బ్యాంక్ స్మూత్ రన్నింగ్‌కు సహకరించాలని మేనేజర్ కోరారు.




## క్రికెట్‌లో ప్రతిభ కనబరుస్తున్న ప్రణయ్

## స్వయంసాధనతో ఆల్‌రౌండర్‌గా ప్రావిణ్యం

*గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త*



పట్టుదల, స్వయంకృషి ఉండాలేకానీ ఏ రంగంలోనైనా విజయం తథ్యమని ఈ యువకుడు నిరూపిస్తున్నాడు. క్రికెట్ క్రీడపై ఉన్న మక్కువతో చిన్నప్పటి నుండే బ్యాట్ పట్టి మైదానంలోకి దిగిన ఈ యువకుడు క్రమంగా తన ప్రతిభను పెంచుకుంటూ ఆ క్రీడలో ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన మన్నెం ప్రణయ్‌గౌడ్ గ్రామీణ స్థాయి నుండి క్రికెట్ క్రీడలో తన ప్రావిణ్యాన్ని ప్రదర్శిస్తూ పలు ఆర్గనైజేషన్ల ప్రశంసలు అందుకుంటున్నాడు. ఒక దశలో అంతర్జాతీయ క్రికెట్ క్రీడల్లో పాల్గొనేందుకు అవకాశం వచ్చినా అతని పేదరికం కారణంగా ఆ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. కొన్ని సంవత్సరాలు స్వయం సాధనతో క్రికెట్ క్రీడలో ప్రావిణ్యం సంపాదించిన ప్రణయ్ తొలిసారిగా 2017లో ఆంధ్రప్రదేశ్ స్టేట్‌మీట్‌లో ఆడి తన ప్రతిభను ప్రదర్శించాడు. ఆ తర్వాత 2018లో మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో అండర్ 17 విభాగంలో జరిగిన నేషనల్ మీట్‌లో కూడా విజయకేతనం ఎగురవేసిన ప్రణయ్ అదే సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం తరపున శ్రీలంకలో ఆడేందుకు ఎంపికైనప్పటికీ ఆర్థిక ఇబ్బందుల కాణంగా ఆ అవకాశాన్ని కోల్పోయాడు. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో ప్రభుత్వం పెట్టే క్రికెట్ టోర్నమెంట్స్‌లో పాల్గొంటూ ఆల్‌రౌండర్‌గా నిలుస్తూ ప్రశంసలు పొందాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో మహబూబాబాద్ జిల్లా జట్టు నుండి ప్రతిభ ప్రదర్శించిన ప్రణయ్ పలువురి ప్రశంసలు అందుకున్నాడు. క్రికెట్‌పై పూర్తిస్థాయిలో ధృష్టి పెట్టడం కారణంగా చదువులకు కొంత బ్రేక్ పడిందని, ఎట్టకేలకు డిగ్రీ పూర్తి చేసానని తెలిపాడు. ఆర్థికంగా సహకరించి ప్రోత్సహించే వారుంటే అంతర్జాతీయస్థాయిలో సైతం తన ప్రతిభను ప్రదర్శించడానికి సిద్దంగా ఉన్నానని ప్రణయ్ ఆత్మవిశ్వాసంతో తెలిపాడు.

## కరెంట్ షాక్ తో జెఎల్ఎం ప్రవీణ్ మృతి

*గంగారం, జూన్ 25, ( ప్రభాతవార్త*



మండలం లో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. బుధవారం వర్షం కురవడం వల్ల కరెంట్ కు అంతరాయం కలగడం తో కరెంట్ చెక్ చేస్తున్న క్రమంలో పోలు పైనే కరెంట్ షాక్ తగిలి మంటల్లో కాలుతూ కిందపడిపోయాడు. అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన అనుమాన స్పదంగా ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అవినీతి ని రాసినందుకే దాడులు చేస్తారా

*కొత్తగూడ జూన్ 25 ప్రభాత వార్త*



మంత్రి సీతక్క నియోజకవర్గ పరిధిలో ని తాడ్వాయి లో కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక లో అక్రమంగా వసూళ్లు చేస్తున్నట్లు ఆధారాలతో వార్తను ప్రచురించిన విలేకరిపై కాంగ్రెస్ నాయకులు దాడులు చేయడం సిగ్గు చెటని బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రు నాయక్ అన్నారు. సమాజం లో బాధ్యతయుతంగా ప్రజలపక్షాన నిరంతరం పని చేస్తున్నా విలేకరులపై భౌతిక దాడులు చేయడం సరైంది కాదని అన్నారు. మంత్రి గా వున్నా సీతక్క ఘటన పై ఎందుకు స్పందించలేదని ఆరోపించారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కొరారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వున్నా జర్నలిజం వ్యవస్థపై బాధ్యతయుతంగా ఉండాలని తెలిపారు.

## రైతుల ఖాతాల్లో రైతు భరోసావ్యవసాయ అధికారి రవీందర్ సింగ్

*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

: హనుమకొండ జిల్లాలోని 14 మండలాలకు చెందిన రైతుల ఖాతాల్లో రూ. 152.91 కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జమ చేసినట్లు హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ తెలిపారు. వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని అందజేస్తూ జిల్లాకు చెందిన 144324 మంది రైతుల ఖాతాల్లో జమ చేసిందని పేర్కొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడాలి

*.ప్రభాతవార్త సుబేదారి:*

డ్రగ్స్ రహిత వరంగల్ పోలీస్ కమిషనరేట్‌గా గుర్తింపు సాధించడమే మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని డ్రగ్స్ వ్యతిరేకంగా , ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్‌పోస్టర్లను సుబేదారి ఇన్స్పెక్టర్ మంగళవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎం.రంజిత్ కుమార్ మాట్లాడుతూ మత్తుపదార్థాలను ఈ సమాజం నుండి తరిమేయడంలో ప్రతి పౌరుడు భాగస్వామ కావడంతో పాటు పోలీసులుకు పూర్తి సహకారం అందించాలని. ఈ వారోత్సవారలను పురస్కరించుకోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని వర్గాల ప్రజలకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించడంతో పాటు, వాటి వినియోగం ద్వారా నష్టాలపై ప్రజలకు పోలీసులు వివరించడం జరుగుతోందని. ముఖ్యంగా ఉన్నత విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ ప్రవైయిట్ పాఠశాల్లో ఈ డ్రగ్స్‌పై అవగాహన కల్పించడంతో పాటు, ర్యాలీలు, డ్రాయింగ్, వ్యాస రచన పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతొందని. ఎవరైన మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన తక్షణమే 8712585114 ,8712685003 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో ఎస్ఐలు మహేందర్ రెడ్డి మరియు రామారావు, జనార్దన్లు లు పాల్గోన్నారు.

## కాపు వాడలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల పట్టివేత

*జూన్ 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బుధవారం హనుమకొండ ఎస్ఐ కే. కిషోర్ మరియు వీరి సిబ్బంది రాహుఫ్, అశోక్ భాస్కర్ తో కలిసి ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా కాపు వాడలోని కోటగిరి బిక్షపతి తండ్రి రమణయ్య కిరాణం షాపులో తనిఖీ చేయగా 12,200 / రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తుల దొరకగా స్వాధీనం చేసుకొని సదరు బిక్షపతి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిషోర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. నిషేధిత ఉత్పత్తులు ఎవరు అమ్మిన నిలువ ఉంచిన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కె కిషోర్ తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



*గంగారం జూన్ 25 ప్రభాతవార్త*

గంగారం మండలం బావురుగొండ లో బుధవారం జరిగిన గ్రామసభలో ప్రత్యేక అధికారి చుంచ మహేందర్ పొల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు గ్రామంలో పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధుల భారీ న పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి,మాజీ సర్పంచ్,ఈసం సమ్మయ్య,మూడీగా రామచందర్,వజ్జ వజ్జయ్య,ఈక నరేష్,అంగనివాడు టీచర్ మూడీగా పద్మ,చుంచ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు మత్తుపదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి

**- విద్యార్థులకు డ్రగ్‌ఫ్రీ ఇండియా స్కీమ్‌పై అవగాహన**

**- సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్**

*లింగాలఘణపురం, జూన్ 25 ప్రభాతవార్త :*



విద్యార్థులు మత్తుపదార్థాలపట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ సూచించారు. బుధవారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ నల్సా యొక్క డిఏడబ్ల్యూఎన్ (డాన్) డ్రగ్ ఫ్రీ ఇండియా స్కీమ్-2025పై జనగామ జిల్లాలోని లింగాలఘణపురం మండలం కుందారం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు ఎలా తయారవుతాయి, అవి మనుషులపై ఎలాప్రభావం చూపుతాయి, వాటికి యువత ఎలా బానిసలు అవుతారు, మాదకద్రవ్యాలు అమ్మేవారు చిన్నపిల్లలను ఎలా టార్గెట్ చేస్తున్నారు, వారిని ఏ విధంగా బానిసలను చేస్తున్నారు అనే విషయాలపై విపులంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఏ విధముల్లైన తినే వస్తువులను తీసుకోరాదని, ఎవరిని నమ్మవద్దు అన్నారు. మాదకద్రవ్యాలు చాక్లెట్స్ రూపంలో గానీ, స్టిక్కర్స్ రూపంలో గానీ ఏరూపంలోనైనా ఉండవచ్చునని, జాగ్రత్తగా ఉండాలన్నారు. సెల్ఫోన్లను వాడవద్దన్నారు. ఇంటర్నెట్ వాడకం ఈవయసులో వాడరాదన్నారు. అపరిచితుల బండ్లపై లిఫ్ట్ ఇస్తాను అంటే వెళ్ళవద్దని, ఈవిషయంలో బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. చెప్పిన మాటలు విని వారితో వెళ్ళవద్దని, కిడ్నాప్అయ్యే ప్రమాదం ఉందన్నారు. అదేవిధంగా ఇక్కడ చెప్పిన విషయాలు ప్రతీ ఒక్కటికూడా మీ స్నేహితులకు బయట అందరికి మీరుకూడా తెలియచేయాలని, అలా తెలియచేయడం వల్ల మాదకద్రవ్యాల వినియోగం తగ్గుతుందన్నారు. డ్రగ్స్ కొనేవారు లేకపోతే అమ్మేవారు ఉండరని, అప్పుడే డ్రగ్స్ వాడకంలేని దేశం అవుతుందన్నారు. సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్‌తోపాటు పాఠశాల హెచ్ఎం బి.రవిశంకర్, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు నరేష్‌కుమార్, పీఎల్‌వి జితేంద్ర, శేఖర్ పాల్గొన్నారు.

## రిజర్వాయర్‌ను సందర్శించిన కేంద్ర జలశక్తి అభియాన్ బృందసభ్యులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బుధవారం కేంద్ర జలశక్తి అభయాన్ బృందసభ్యులు కేంద్ర భూగర్భ జలశాఖ సైంటిస్ట్ డాక్టర్ సుధీర్ భూగర్భజాల శాఖ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్‌లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ స్టేషన్ఘన్పూర్ స్థానిక మత్స్యకారులతో రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు పర్యటన బృందానికి స్వాగతం పలికారు. సంబంధిత మత్స్యశాఖ అధికారి రాణాప్రతాప్ మత్స్య సంపదతో వారు పొందుతున్న ఆర్థిక అభివృద్ధిని వివరించారు. దేవాదుల ప్రాజెక్ట్ నీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలం అయిందన్నారు. ఈ ప్రాంతంలో మత్స్యకారుల సంఘం ఒకటి ఉండగా 700మంది మత్స్యకారులు ఉపాధి పొందుతున్నట్లు వివరించారు. మత్స్యశాఖలో 192 సంఘాలు ఉన్నాయని వాటిల్లో 19వేల మంది సభ్యులు ఉన్నట్లు చెప్పారు. ఒక్కొక్క కుటుంబంలో నలుగురు చొప్పున సుమారు 80వేల మంది మత్స్య సంపదపై ఆధారపడి దీవిస్తున్నట్లు బృందం దృష్టికి తీసుకువచ్చారు. జిల్లాలో 9రిజర్వాయర్లు ఉండగా 723 చెరువులో చేపల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. అంతకుముందు కేంద్ర బృందం నిడిగొండలో నిర్మించిన అమృత్ సరోవర్ ట్యాంకును సందర్శించి నీటి వినియోగాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విక్రమ్ కుమార్ డిఆర్‌డిఏ అదనపు పీడి చంద్రశేఖర్ మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# జలసంరక్షణకు అధిక ప్రాధాన్యత

**- నీరు వృధాకాకుండా ప్రత్యేక చర్యలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



వివిధ శాఖలద్వారా భూగర్భ జలాల సంరక్షణకై విస్తృతంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. జలశక్తి అభియాన్‌క్రింద నేషనల్ వాటర్ అవార్డ్స్-2024 కొరకు కేంద్రం నుండి అధ్యయన కమిటీ సభ్యులు కేంద్ర భూగర్భ జలశాఖ సైంటిస్ట్ డాక్టర్ ఎమ్.సుధీర్‌కుమార్, భూగర్భ జలకమిషన్ డిప్యూటీ డైరెక్టర్ చరణ్ బుధవారం జిల్లాకి విచ్చేసారు. ఈ సందర్భంగా కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా జిల్లాలో భూగర్భ జలవనరుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలగురించి కేంద్ర బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ముందుగా జిల్లాలో ప్రధాన జలవనరులైన అశ్వరావుపల్లి, చిటకోడూరు, స్టేషన్‌ఘనపూర్ రిజర్వాయర్‌ల సామర్థ్యంతోపాటు సాగు, త్రాగు నీటివినియోగ వివరాలను కమిటీ సభ్యులకు పి.పి.టి. ద్వారా తెలిపారు. నీటి నిర్వహణలో చేపట్టిన కార్యకలాపాలను వివరిస్తూ వివిధ శాఖల ద్వారా పటిష్టమైన కార్యాచరణ రూపొందించి అమలుపరుస్తున్నామన్నారు. నీటిపారుదలశాఖ ద్వారా ఆయకట్టు పెంపుదలకు కాకతీయ కాలువల మరమ్మతులు చేపట్టామని, లైనింగ్ పనులు చేపట్టామని, నీరువృధా కాకుండా పలుచర్యలు తీసుకున్నామన్నారు. జలసంరక్షణ చర్యలవల్ల తాగు, సాగు నీరు సమృద్ధిగా ఉండటంతో జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. గ్రామ సభలల్లో భూగర్భ జలాల ఆవశ్యకతను విస్తరిస్తున్నామన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాలలో వర్షపు నీటిని ఇంకింప చేసేందుకు ఇంకుడు గుంతలు నిర్మించామని, చెరువు, కాలువలు పూడికలు చేపట్టి నీటి సంరక్షణకు కృషి చేస్తూ, ఆయకట్టు పెంపుదల, కాలువలను పటిష్ట పరచడం ద్వారా సాగునీటి సరఫరాలో నీటివృధాను అరికట్టమన్నారు. నీరు పుష్కలంగా ఉండడంతో ఆయకట్టు పెరిగి ఈసారి గతంలో ఎన్నడు లేని విధంగా రబీసీజన్లో ధాన్యం దిగుబడి అధిక మొత్తంలో వచ్చిందని, రికార్డుస్థాయిలో ధాన్యం కొనుగోలు జరిపామన్నారు. ఉద్యాన శాఖ ద్వారా ఆయిల్‌ఫామ్ తోటల సాగువిస్తీర్ణం పెంపుదల చేపట్టామన్నారు. స్ప్రింక్లర్స్, డ్రిప్ వంటి పరికరాల వినియోగంతో నీటి సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని గ్రామాలలో నర్సరీలను నిర్వహిస్తూ విస్తృతంగా అన్ని చోట్ల ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపడుతున్నామని, తద్వారా వర్షాలు బాగా పడేందుకు నీటిసంరక్షణ దోహద పడేలా చేస్తున్నామన్నారు. రిజర్వాయర్‌లో నిండానీరు ఉండడంతో చేపల పెంపకం వలన సుమారు 80వేల మంది మత్స్యకారులు లబ్ది పొందుతున్నారన్నారు. జిల్లా నుండి అత్యధికంగా వేరెజిల్లా కి చేపలను ఎగుమతి చేస్తున్నారన్నారు. రైతువేదికలలో సమావేశాలు ఏర్పాటు చేసి నీటిసంరక్షణ విధానాలపై అవగాహన పరుస్తున్నామని, సేంద్రియ ఎరువు వినియోగంపై అవగాహన వ రు న న్త న్నా మ న్నా రు. భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఇసుక కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్రైడే, డ్రై డే కార్యక్రమాలు చేపడుతున్నామని, నర్సరీలు, గ్రామపంచాయతీ ట్యాంకర్‌ల ద్వారా మొక్కలకు నీటిని సరఫరా జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. వసంత, నీటిపారుదల ఎస్.ఈ. సుధీర్, వ్యవసాయం, ఫిషరీస్ ఇతర శాఖలకి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్ జూన్ 25. ప్రభాత వార్త:*

భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం మొదటగా రాష్ట్రంలోని కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు, జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ



సదస్సులలో ( 39513 ) దరఖాస్తులు వచ్చాయని, ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం సంబంధిత వారికి నోటీసులు అందించి విచారణ చేసి పరిష్కారం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన తాసిల్దారులకు సూచించారు, ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు. రత:భూభారతి రెవెన్యూ గ్రామ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ప్రభుత్వ సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి రెవెన్యూ చట్టం ద్వారా సామాన్య రైతులకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారం నిమిత్తం మొదటగా రాష్ట్రంలోని కొన్ని మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు, జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో ( 39513 ) దరఖాస్తులు వచ్చాయని, ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం సంబంధిత వారికి నోటీసులు అందించి విచారణ చేసి పరిష్కారం చేయుటకు సిద్ధంగా ఉండాలని ఆయన తాసిల్దారులకు సూచించారు, ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్ కుమార్, అన్ని మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## వైబ్రేట్ అకాడమీ అవార్డు గెలుచుకున్న ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 25 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ చదువుతున్న విద్యార్థులు బెంగళూరులోని వైబ్రేట్ అకాడమీ వారు నిర్వహించిన రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ వారి ఇంటర్వ్యూకి సమాధానాలు చెప్పడం ద్వారా గిఫ్టును నలుగురు విద్యార్థులు హృతిక్ రాజు, అశోక్, సాత్విక్, జయంత్ వెయ్యి రూపాయల చొప్పున గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్



ఆచార్య సుంకరి జ్యోతి తెలిపారు. బుధవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ , వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, విభాగం అధ్యాపకులు డాక్టర్ జితేందర్, డాక్టర్ సరిత, విద్యార్థులను అభినందించారు.

# విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో బుధవారం విద్యుత్‌శాఖ పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై ఈ వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యుత్ అధికారులు వివరించారు. వ్యవసాయ మోటార్ల వద్ద ప్రత్యేక ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, తడి చేతులతో మోటారు స్టార్టర్లను తాకవద్దని సూచించారు. స్టార్టర్స్‌ను ఉపయోగించేటప్పుడు విధిగా చేతులకు గ్లౌజ్‌లు ధరించాలని, ఐఎ వైర్ల వాడకం మానివేయాలని కోరారు. విద్యుత్ పోల్స్ నుండి మోటర్ల కనెక్షన్ కొరకు తీసుకునే సర్వీస్ వైర్లు సరైన విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి రైతు ఈ జాగ్రత్తలు పాటించి విద్యుత్ ప్రమాదాలకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



ఎడి కవిత, ఎఇ మెట్టురాం, ఎస్ఐ భీముడు, ఎఎల్ఎంలు సంతోష్, రాకేష్, గ్రామస్తులు కృష్ణానాయక్, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, భద్రు, బాలు, కీమాలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో బారికేడ్స్ పంపిణీ

బొమ్మలరామారం జూన్ 25 ప్రభాతవార్త





: ఈసీఐఎల్ లో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ శ్రీకర హాస్పటల్ ఆధ్వర్యంలో 10 బారికేడ్స్ ను స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం కు అందజేశారు. శ్రీకర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ అఖిల్ దాడి. డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకర హాస్పిటల్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం. మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ముందుకు పోతున్నామని గ్రామీణ ప్రాంతాలలో హాస్పటల్ వైద్యం కోసం ఎంతగానో ఖర్చు చేస్తారని అలాంటి వారికి తక్కువ ధరల్లో తమ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్లో వైద్యం అందిస్తున్నవని తెలిపారు. ప్రమాదాలు జరుగు మూలమలుపులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండడానికి తమ హాస్పటల్ తరపునుండి పది బారికేడ్స్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సైకి అప్పచెప్పయమని మునుముందు ప్రమాదాలు జరగకుండా ఏమైనా చర్యలు చేపట్టాలంటే ముందుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఉప్పల శ్యాంసుందర్ రెడ్డి. మయూర్. మెడికల్ అడ్మిన్ పూర్ణ రేఖ శరత్ తదితరులు పాల్గొన్నారు...

# పంచాయితీ కార్మికులు సమ్మెలో పాల్గొనాలి

గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త



వచ్చే నెల 9న కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో పంచాయతి కార్మికులందరు పాల్గొనాలని తెలంగాణ గ్రామపంచాయతి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షుడు ఎండి మొయినొద్దీన్ కోరారు. ఈమేరకు బుధవారం గూడూరు ఎంపిడిఓ వీరస్వామికి సమ్మె నోటీసు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. చట్ట వ్యతిరేకమైన నాలుగు లేబర్‌కోడ్స్ అమలును వెంటనే రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలనే డిమాండ్లతో ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా మూడు మాసాలుగా పెండింగ్‌లో ఉన్న పంచాయతి సిబ్బంది వేతనాల కొరకు ఈనెల 27న యూనియన్ ఆధ్వర్యంలో పంచాయతిరాజ్ కమీషనరేట్ ముట్టడి కొరకు చేపడుతున్న ఛలో హైదరాబాద్‌కు అందరు తరలిరావాలని కోరారు. ఆయన వెంట రాఘవేందర్‌రావు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త



నార్కోటిక్స్, డ్రగ్స్ నివారణ వారోత్సవాల్లో భాగంగా గూడూరు పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని అరవింద విద్యాలయం, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా గురుకులంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఈ అంశాలపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, పిఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీ లోకి చేరిక

ఆత్మకూరు(ఎం), జూన్ 25 ప్రభాతవార్త:



మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెంగోజు రామాచారి బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్వి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, పంజాల రాజ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు పన్నాల వెంకట్ రెడ్డి, ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, నాయకులు కొలను అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, మందుల పరశురాములు, బొల్లెపల్లి శ్రీహరి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూతరాజు చంద్రయ్య, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి, మందుల బిక్షపతి, మందుల కిష్టయ్య, మందుల కృష్ణంరాజు, మందుల రాజు, మందుల అనిల్, మందుల గణేష్, కొలను మల్లారెడ్డి, పన్నాల సిద్ధరంజన్ రెడ్డి, బల్లెపు బన్నీ, దాసరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడబ్ల్యు కుటుంబానికి మాజీ సర్పంచ్ పరామర్శ

గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త

గూడూరు గ్రామపంచాయతిలో పారిశుధ్యకార్మికుడిగా (ఎంపిడబ్ల్యు) విధులు నిర్వహిస్తున్న కొమ్ముల వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎంపిపి, మాజీ సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బియ్యం సాయంగా అందించారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి కత్తి స్వామి, కన్నబోయిన వెంకన్న, శివకృష్ణ, విష్ణు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

కేసముద్రం, జూన్ 25, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన జల్లి బాబు బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. ఇటీవల బాబు భార్య నిర్మల కూడా పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకోగా అప్పటి నుండి తాగుడుకు బానిసైన బాబు జీవితంపై విరక్తితో ఈనెల 24న పురుగులమందు తాగగా వెంటనే అతనిని మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారని, అక్కడ ఆయన చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.

# ట్రిపుల్ఐటికి ఎంపికైన విద్యార్థిని

కేసముద్రం, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని కల్వల జెడ్పీ హైస్కూల్ నుండి గత విద్యాసం వత్సరంలో ఎస్ఎస్‌సి స్కూల్ సెకండ్ టాపర్‌గా నిలిచిన యాసారపు వెన్నెల అనే విద్యార్థిని ఏపిలోని ఒంగోలు ట్రిపుల్ఐటికి ఎంపికైంది. ప్రాథమిక స్థాయి నుండి ఎస్ఎస్‌సి వరకు తమ పాఠశాలలోనే చదువుకున్న వెన్నెలకు ట్రిపుల్ఐటిలో సీటు రావడం పట్ల హెచ్ఎం బండారు నరేందర్ హర్షం వ్యక్తం చేసారు. ఆయనతో పాటు ఉపాధ్యాయ బృందం బాలికను అభినందించారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనే అఖిలపక్ష ప్రధాన లక్ష్యం

రామన్నపేట, జూన్ 25 ప్రభాతవార్త

రామన్నపేట ను తిరిగి నియోజకవర్గంగా సాధించేవరకు అఖిలపక్ష నాయకులు ఏకతాటి పైకి చేరి పోరాటాలు చేయాలని నాయకులు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, తెలంగాణ ఉద్యమకారుల మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కే చాంద్, టిడిపి మండల కన్వీనర్ ఎంపీ ఫసల్ తదితరులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రహదారి బంగ్లా ఆవరణలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. వేశారు. తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య ,గంగాపురం యాదయ్య,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్ పాల్గొన్నారు.

# వ్యవసాయబావిలో పడి మృతి

కేసముద్రం, జూన్ 25, ప్రభాతవార్త

మండలంలోని పెనుగొండ గ్రామానికి చెందిన పోశెట్టి వీరేష్ బావిలో పడి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. తాగుడుకు బానిసైన వీరేష్ గత కొన్ని రోజులుగా ఏ పని చేయకుండా ఇంటి దగ్గర ఖాళీగా ఉంటుండడంతో అతని తల్లి మందలించడం ఈనెల 23న వీరేష్ ఇల్లు వదిలిపోయాడని, ఆ తర్వాత బుధవారం ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయబావిలో అతని మృతదేహం లభ్యమైందని అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నూతన మండల కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం),జూన్ 25 ప్రభా తవార్త:

కుమ్మరి సంఘం నాయకులు ఐక్యంగా ఉండాలని కన్వీనర్ దారిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఒరుగంటి గోపాల్, జిల్లా యువజన నాయకులు జీవిలికపల్లి వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని వైబిఆర్ గార్డెన్‌లో రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు.కనకాల కట్ట మైసమ్మ అమ్మవారికి తొలి బోనం జాతర విజయవంతం చేయాలని అన్నారు.

# పింగిళి కళాశాల సహ ఆచార్యులు డా.బి.సునీతకు ప్రొఫెసర్ గా పదోన్నతి

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 25 :*

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ !! పీజీ కళాశాల (స్వయంప్రతిపత్తి)హన్మకొండ తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా. బి.సునీత ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా కళాశాల స్టాఫ్‌క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమోళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ డా.బి.సునీతకు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తూ కళాశాల విద్యా కమీషనర్ ఉత్తర్వులు అందించారని,ఇది కళాశాలకు గర్వకారణమని,వారు విద్యా వ్యవస్థ కు చేసిన సేవలు సర్వదా ప్రశంసనీయమని అన్నారు.స్టాఫ్ క్లబ్ఆధ్వర్యంలో డా. బి.సునీతను శాలువా, పుష్ప గుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత డా.



బి.సునీత మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో పనిచేస్తూ ప్రొఫెసర్ గా పదోన్నతి పొందడం చాలా ఆనందాన్ని, సంతోషాన్ని కలిగించిందనీ అన్నారు. తనకు సన్మానం చేసిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కి,స్టాఫ్ క్లబ్ కు, ఉపన్యాసక బృందానికి,బోధనేతర సిబ్బందికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నాననీ అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.జి.సుహాసిని, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా.డి. సురేష్ బాబు,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ !!అకడమిక్ కో ఆర్డినేటర్ డా.ఎం.అరుణ భోధన బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రిశంఖు స్వర్గంలో.పరకాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

*( పరకాల ప్రభాత వార్త )*

జిల్లా అధిష్టాన నేతల్లో రాజుకుంటున్న విభేదాలు పరకాల ప్రాంత కాంగ్రెస్ పార్టీ శ్రేణులు త్రిశంఖు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మెజార్టీ స్థాయిలో పదవులను దక్కించుకోవాలని రాష్ట్ర అధిష్టాన వర్గం ఒకవైపు కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని రేకెత్తించాలని భావిస్తున్నది. పరకాల ప్రాంతానికి చెందిన జిల్లా నాయకులు ఓర్వలేని పరిస్థితిలో ఇష్టారీతిలో వివాదాస్పద వ్యాఖ్యలకు పూనుకుంటున్నారు. పరకాలలో ప్రధానంగా ఉన్న మూడు గ్రూపులు ఒకరినొకరు ఎప్పుడూ విభేదించుకునేవారే. అయితే తాజా సంఘటనలో రెండు గ్రూపులు ఒకటై మూడవ గ్రూపుపై పార్టీ పరకాల చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేయనున్నట్లు నిర్ణయించుకోవడంతో ఆయా గ్రూపుల్లోని నాయకుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని పార్టీ వర్గీయులే బహిరంగంగా చెబుతున్నారు. ఇక్కడ ప్రధానంగా మూడు గ్రూపులకు చెందిన నాయకులు తమ వర్గీయులకే అత్యధిక సీట్లు కేటాయించాలని భీష్మించుకున్నట్లు సమాచారం. ఇందులో తిరకాసు ఏమిటంటే పూర్వం నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులకు, కార్యకర్తలకు ఇప్పటివరకు ఎలాంటి ప్రాధాన్యత కల్పించలేదనే అసంతృప్తి సీనియర్ నాయకుల్లో నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత వలస వచ్చిన వారికే ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని గుసగుసలాడుకుంటున్నారు. జిల్లా నాయకుల్లో అలుముకున్న వివాదాస్పద పరిణామాలు ఎలాంటి ప్రభావం చూపుతాయో అనే సందిగ్ధ పరిస్థితిలో గ్రామీణ ప్రాంత పార్టీ శ్రేణులు కక్కలేక మింగలేక సతమతమవుతున్నారు. జూన్ నెల చివరిలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, కాగా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి సన్నద్ధులై ఉండాలని స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యకర్తలకు పిలుపునివ్వడం గమనార్హం. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంత స్థానికలలో బడిలోని నిలబడడానికి మూడు గ్రూపులకే గ్రూపులకు చెందిన నాయకులు సన్నదులై ఉన్నట్లు సమాచారం. అలాగే ఈ మధ్యనే కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కూడా టికెట్ ఆశిస్తూ సమాంతర పోటీనిస్తున్నట్లు సమాచారం. పార్టీ మారిన ఆ మాజీ ప్రజాప్రతినిధులు, తమ తమ స్థానాలలోని దక్కించుకోవడానికి మాకే ప్రాధాన్యత ఇవ్వాలని అధిష్టాన వర్గానికి విన్నవించుకుంటున్నట్లు సమాచారం. కాగా తాజా విభేదాల కుంపటి ఆర్పకపోతే అధిష్టాన అభిష్టానికి అపాయం జరిగే ప్రమాదం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరొక్క విషయమేమిటంటే తాజా మాజీలకు అవకాశం ఇవ్వకుంటే రెబెల్ గా బరిలో నిలబడే యోచనలో ఉన్నట్లు సమాచారం. పరకాల కాంగ్రెస్ పార్టీని ఆ ఓటరు మహాశయుడే కాపాడాలి!

# కొత్త కార్డులకు బంపర్ ఆఫర్

*(పరకాల ప్రభాత వార్త*

)ప్రజా పాలనలో సేకరణలో నమోదు చేసుకున్న వివరాలతో సర్వే చేపట్టి ప్రభుత్వం ఆరు గ్యారంటీల పథకాలను అమలు చేస్తోంది. అందులో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రధానమైంది. ఒకవైపు కేంద్ర ప్రభుత్వ జాతీయ ఆహార భద్రత శాఖ అనర్హులు కూడా తెల్ల రేషన్ కార్డులు పొంది ఉన్నారని విచారణ జరిపి నివేదిక అందాలు అందించాలని రాష్ట్రాన్ని ఆదేశించింది. సుమారు 1.62 లక్షల పైగా అనుమానస్పద రేషన్ కార్డులను గుర్తించి జాబితా పంపించింది. అందులో సుమారు 67 లక్షల మంది కార్డులను రద్దు చేయాలని నిర్ణయించారని సమాచారం. ఇదిలా ఉంటే పరకాల ప్రాంతంలో దళారులు కొత్త రేషన్ కార్డులు అందిస్తామని బంపర్ ప్రకటించి పరుస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. తొలినాళ్ళలో రేషన్ కార్డుల్లో ఉమ్మడి కుటుంబానికి చెందిన సభ్యులందరి వివరాలు ఉండేవి. ఇన్నేళ్లల్లో ఆ కుటుంబంలోని సంతానం ఎదిగి వివాహాలు చేసుకున్నారు. వాళ్లకు సంతానం ఉంది అప్పటి ఉమ్మడి కుటుంబాలు విడిపోయి స్వంతంగా నివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్నారు. అలాంటి వారికి ఇప్పటివరకు రేషన్ కార్డులు, భార్య పిల్లలతో కూడిన వివరాలతో నూతన తెల్ల రేషన్ కార్డు కోసం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నారు. దాంతో ఇంటింటి సర్వే నిర్వహించి, అర్హులైన లబ్ధిదారుల జాబితా రూపొందించారని సమాచారం. జాబితాలో ఉన్నవారికి ఇప్పటికి కార్డులు జారీ కాకపోవడం గమనార్హం. కాగా అలాంటి వారిపై దృష్టి సారించిన దళారులు రూ.2వేలు ఇస్తే రేషన్ కార్డు తెచ్చి ఇస్తామని వసూళ్లకు పూనుకున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు సేకరించినట్లు సమాచారం. అధికార పార్టీకి చెందిన వారే దళారుల ముసుగు వేసుకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఒకవైపు ప్రభుత్వం పారదర్శిక సర్వే అనంతరమే అర్హులకు రేషన్ కార్డులు సంక్షేమం అందిస్తామని ప్రకటించడం విశేషం. అయితే రేషన్ కార్డులో పేరుండి మరణించిన వారిని, వలస వెళ్లిన వారిని, రెండేసి రేషన్ కార్డులు కలిగి ఉన్నవారికి రేషన్ నిలిపివేసినట్లు సమాచారం. ఆర్థికంగా ఎక్కువగా ఉన్నవారు కూడా, ఉద్యోగులు సైతం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నారని పాలకుల గుర్తించారు. నిరుపేదలకు అందాల్సిన విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల లాంటివి అనర్హుల పాలవుతున్నాయని అలాంటి బోగస్ కార్డులను కూడా ఏరివేయాలనే యోచనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నట్లు సమాచారం. అందుకే రేషన్ కార్డుల జారీలో జాప్యం జరుగుతున్నట్లు చెబుతున్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారే ఈరోజు ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అని తిరుగుతున్నారు

*ప్రభాతవార్త, సుబేదారి :బుధవారం*

హనుమకొండ హంటర్ రోడ్ లోని వేద ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి గారి అధ్యక్షతన"ఎమర్జెన్సీ డే కాంగ్రెస్ విధించిన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయానికి 50 సంవత్సరాలు" అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఈ యొక్క సదస్సు కి ముఖ్యఅతిథిగా ..బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీ అల్జాపూర్ శ్రీనివాస్ మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీ అరూరి రమేష్ హాజరైయ్యారు. ఆనాటి ఎమర్జెన్సీ సమయంలో జైలు శిక్ష అనుభవించిన డా. సమ్మిరెడ్డి, రామచందర్, కోటేశ్వర్ రావు, వారిని బిజెపి నేతలు శాలువతో సత్కరించారు.సమావేశంలో పాల్గొన్న బిజెపి నేతలు హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు, రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి, డా పగడాల కాళిప్రసాద్, డా పెసరు విజయ్ చందర్ రెడ్డి, డా. సిరంగి సంతోష్,ఆర్.పి.జయంత్ లాల్, డివిజన్, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలోనే ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయం ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజాస్వామ్యవాదుల గృహ నిర్బంధం, 50 ఏళ్ళ నాటి కాంగ్రెస్ రచించిన దమనకాండను నిరసిస్తూ,ఖిరాజ్యాంగ హనన దినంఖి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎమర్జెన్సీ విధించి ఎన్నో నేరాలు చేసింది.ఒక వ్యక్తి తన అధికారాన్ని కాపాడుకునేందుకు ప్రకటించిన ఎమర్జెన్సీ దేశ చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయింది. కాంగ్రెస్ పాలనలో ఇందిరాగాంధీ 1975 జూన్ 25న ప్రకటించిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య ఆత్మ పై దాడి. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ నియమాలను ఉల్లంఘించి అత్యవసర పరిస్థితిని అమలు చేసి పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాసింది. వేలాది మంది ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేసి, మీడియాపై సెన్సార్‌షిప్ విధించింది. రాజకీయ విమర్శలను కిరాతకంగా అణచివేసింది. ఎమర్జెన్సీలాంటి కఠిన పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు నివాళులు అర్పిస్తున్నాను. జాతీయవాదం, పౌర హక్కుల విలువల పై ఆధారపడిన భారతీయ జనతా పార్టీ ఎమర్జెన్సీ తర్వాత ప్రజల నిజమైన గొంతుగా ఎదిగింది.




# జెడ్పీ సీఈఓ అకస్మిక తనిఖీ.

*శాయంపేట, జూన్ 25, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, గ్రామపంచాయతీ నర్సరీలను హనుమకొండ జిల్లా జడ్పీ సీఈవో విద్యాలత ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ మేరకు బుధవారం శాయంపేట, హుస్సేన్ పల్లి గ్రామాల్లో కమ్యూనిటీ సోక్ పిట్ పనులను,నర్సరీల్లో మొక్కల పెంపకం, ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర,పిఆర్ఏఈ, ఈజీఎస్ సిబ్బందితో సమావేశమై పనుల పురోగతుల పై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ సిసి మానస, పిఆర్ఏఈ శ్రీలత, పంచాయితీ కార్యదర్శులు,ఈజిఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేయనందుకా.... సంబరాలు.

పరకాల జూన్ 25 (ప్రభాత వార్త) నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ నేటి ప్రభుత్వ కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతు భరోసా కింద ఇస్తానని ప్రకటించిన 15 వేలకు బదులు 12 వేలు ఇస్తున్నందుకా... ఈ రైతుసంబురాలు అని ప్రభుత్వం పై మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఇప్పటివరకు 4 సార్లు ఇవ్వాల్సిన భరోసా రెండు సార్లు మాత్రమే ఇచ్చినందుకా... ఈ సంబరాలు అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు కూలీలకు ఇవ్వాల్సిన 12 వేల రూపాయలు ఇవ్వనందుకా... రైతులకు ఇవ్వాల్సిన 500 బోనస్ పెండింగ్ లో పెట్టినందుకా, ఇప్పటికీ రుణమాఫీ కానీ ఎంతోమంది రైతుల ఉసురు తీస్తున్నందుకు సంబరాలు చేసుకోవాలా, అంటూ ఆయన ప్రభుత్వం పై ప్రశ్నల వర్షం కురిపించారు. ఇక మిమ్మల్ని రైతులు ఎవరూ కూడా నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. ప్రజలు ఒకసారి నమ్మి మోసపోయారు మళ్ళీ ఎలా నమ్ముతారని ప్రశ్నించారు. ఎందుకు ఈ రైతు సంబరాలు అంటూ ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులు ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రానున్న ఎన్నికల్లో రైతులందరూ కాంగ్రెస్ కు బుద్ధి చెప్పే రోజులు కచ్చితంగా వస్తున్నాయన్నారు. రైతులు ఎవరు కూడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మకండని ఆయన కోరారు.

# గుడుంబా స్వాధీనం

*పరకాల జూన్ 25 (ప్రభాత వార్త)*



పరకాల ఎక్సయిస్ స్టేషన్ పరిధిలోని శాయంపేట మండలం పత్తిపాక, గీసుకొండ మండలం మనుగొండ వద్ద నిర్భహించిన రూట్ వాచ్ లలో పత్తిపాక కు చెందిన బచ్చల ప్రభాకర్ వద్ద నుండి 20 లీటర్ల గుడుంబా ఒక ద్విచక్ర వాహనం , సంగెం మండలం నల్లబెల్లి కి చెందిన గుగులోత్ మోహన్ వద్ద వద్ద 10 లీటర్ల గుడుంబా ఒక ద్విచక్ర వాహనం ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి అనంతరం వారిని తాసిల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సైలు జ్యోతి, సులోచన, సిబ్బంది శ్రీనివాస్, విజయ్ కుమార్, సత్తయ్య, రవీందర్ పాల్గొన్నారు.